17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 27 జూలై 2024 | పేజీలు 13

# గో..గో..[నల్లధనం] హో..హో..!

- కళ్లెదుటే ప్రభుత్వ లెక్కల్లోలేని కోట్లాది రూపాయలు
- చర్యలకు ఉన్నత' అధికార పాలకుల వెనకడుగు
- అటువైపు వెళ్ళకుండా దర్యాప్తు సంస్థలకు కాస్ట్లీ నజరానాలు ?
- నగరంలో ఏపీ పాఠశాల కేంద్రంగా అక్రమాస్తిపరులకు గాలం
- అనుమతులు లేకుండా చకచకా సాగుతున్న ఐటీ పార్క్ నిర్మాణం
- విల్లాల్లో సేద తీరేందుకు సిద్ధమవుతున్న విలాస బాబులు
- అడ్డుకోకుండా స్థానిక తాజా, మాజీ పాలకులకు రూ.కోట్లు విలువైన విల్లాలు బహుమానం
- ఇదీ హో..హో సిటీలో మరో కొత్తకోణం (కథనం-7)




**రాప్తాడు, మేజర్ న్యూస్ :**

చట్టానికి కళ్ళు లేవు తమ్ముడు. న్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడు. ఇక్కడున్నదొక్కటే కొట్టి బ్రతకడం దొంగ దొరై తిరగడం అంటూ.. ఎస్పీ బాలు పాడిన ఈ పాట నేటి సమాజాన్ని అద్దం పట్టేలా ఉంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించలేదని రోడ్లపైన పెట్టుకున్న తోపుడుబండ్లపై ప్రతాపం చూపే మన పాలకులు కళ్లెదుటే.. ప్రభుత్వ లెక్కలకు బొక్కలు పెట్టే అవినీతి, అక్రమాస్తిపరులను మాత్రం సంకలో పెట్టుకుని లాలిస్తూ పోషిస్తున్నారు.

మిగతా 2



- పత్రికల్లో కథనాలపై యువనేత లోకేష్ స్పందన
- అవినీతిని వెలికి తీసేందుకు రంగంలోకి ప్రత్యేక బృందాలు
- ఉలికిపాటులో అవినీతిపరులు




## నాడు-నేడులో కదులుతున్న
# అక్రమాల డొంక !

**కూడేరు, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో విద్య వ్యవస్థను మెరుగుపరచాలన్న ఉద్దేశంతో చేపట్టిన నాడు నేడు పనుల్లో భారీగా అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నాయని తెలుస్తుంది. ఇందులో మరీ ముఖ్యంగా మొదటి విడత ప్రవేశ పెట్టిన నిధులు ఒక్కో పాఠశాలకు రూ, 10-15 వరకు ఉన్నట్లు తెలిసింది. అయితే కొన్ని పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ పేరుతో కొందరు అనామకులను తెరపైకి తెచ్చి భారీగా నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలిసింది. ఈ నిధులు దుర్వినియోగం ఉమ్మడి అనంతపురం జిల్లాలో కూడా భారీగానే చోటు చేసుకున్నట్లు తెలియ వచ్చింది. మరి ముఖ్యంగా నాడు నేడు మొదటి విడతలో పనులు చేయకున్నా చేసినట్లు, పాత నిర్మాణాలకు రంగులద్ది కొత్తగా ఏర్పాటు చేసినట్లు, చేయని అభివృద్ధిని చేసినట్లు దొంగ లెక్కలు చూపి నిధులు స్వాహా చేసినట్లు సమాచారం. ఈ నియోజకవర్గాల కేంద్రంగా నాడు నేడులో ఈ తరహా అవినీతి సాగిందని తెలియ వచ్చింది. ఇందుకు ఆజ్యం పోసేలా మంత్రి ఇలాకాకు సంబంధించిన ఉరవకొండ నియోజకవర్గం లోని కూడేరు మండలంలో నాడు నేడు పనుల్లో జరిగిన అవినీతి ఆధారాలతో పాటు **'మేజర్‌న్యూస్'**కు అందడం విశేషం. వాటి ఆధారంగానే జిల్లా ఎడిషన్ లో గోల్మాల్ గోల్మాల్ అంటూ ఒక కథనాన్ని కూడా ప్రచురించడం జరిగింది. ఈ తరహా అవినీతి ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే కాకుండా సింగనమల, పుట్టపర్తి, అనంతపురం అర్బన్, కదిరి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం తదితర నియోజకవర్గాల్లో నాడు నేడు పనులను ఒక్కసారి యువనేత నారా లోకేష్ ఆదేశించిన ఆదేశాల మేరకు నిఘా సంస్థలు దృష్టి పెడితే.. ఎందరో ఇంటి దొంగలు,

మిగతా 04

### కర్నాటక లిక్కర్ జిల్లాలోకి ప్రవేశించకుండా
# ప్రత్యేక నిఘా వేయండి

- జిల్లా సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేయండి
- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

02 పేజీలో



# ప్రజలకు ఉపయోగపడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి



**- కలెక్టర్ టిఎస్ చేతన్**

**పుట్టపర్తి మేజర్‌న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డిస్టిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నిరుద్యోగ యువతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. ముఖ్యంగా కరువు మండలాల్లో ఎస్సీ కార్పొరేషన్ బ్లాక్ లలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని పరిశ్రమలు, ఎంప్లాయిమెంట్, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నైపుణ్యాభివృద్ధికి బలమైన పర్యావరణ వ్యవస్థను పెంపొందించడం, ఇష్టమైన అంతరాలను పరిష్కరించడం, సామాజిక అభివృద్ధికి జాతీయ ప్రాధాన్యతలతో సరిపెట్టడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న పెద్ద పరిశ్రమలు, కంపెనీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి వారి అవసరాల కనుగుణంగా జిల్లాలో ఉన్న నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించి వారికి ఆ కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రీషియన్, వైర్ మెన్, మోటార్ మెకానిక్ విభాగాలతోపాటు టైలరింగ్, ప్లంబర్, కార్పెంటర్, డేటా అనాలసిస్, అకౌంట్స్, ప్రొఫెషనల్ మేకప్ ఆర్టిస్ట్, జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్, డెబిట్ రికవరీ ఏజెంట్,

మిగతా 4లో

### ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించి
# ప్రయాణం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

2లో



## సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఘనంగా వృద్ధుల దినోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డు లోని పిలిగుండ్ల కాలనీ వద్ద ఉన్న సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం పునీత అన్నమ్మ పండుగ, వృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు సిస్టర్ సెలవా మేరి, సిస్టర్ సాగరి ,సిస్టర్ మాధవి సమక్షంలో సంబరాలు అంబరాన్ని అంటేలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల అవ్వ తాతలను ఆహ్వానించి సగౌరవంగా సన్మానించారు. సిస్టర్ సెల్వా మేరి మాట్లాడుతూ పునీత అన్నమ్మ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. వృద్ధులు అతి పురాతనమైన అనుబంధ పునాది అని, అవ్వ తాతలు ఉంటేనే ఆ ఇల్లు బంగారు మయం అవుతుందని తెలిపారు. అవ్వ తాత లేని ఇల్లు చీకటిమయమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,విద్యార్థుల అవ్వ తాతలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శాకంబరీగా కన్యకాపరమేశ్వరి



పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం అమ్మవారు శాకాం బరీగా భక్తులకు దర్శనమి చ్చారు. వేకువజామున నుంచే అమ్మవారికి ప్రాతఃకాల అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం వివిధ ఆకు కూరలు, కూరగాయలు, పండ్లతో శాకాంబరీ దేవిగా అలంకరించారు. సాయంత్రం వాసవి మాతృ మండలి సభ్యులు లలిత సహస్రనామ పారాయణం చేపట్టారు. వాసవి అష్టోత్తర శత నామావళి, కుంకుమార్చన చేశారు. ఉత్సవ విగ్రహాంను ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఉంచి జై వాసవి నామస్మరణలతో ప్రాకారోత్సవం చేపట్టారు. అమ్మవారిని ఊయలలో ఉంచి డోలోత్సవం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ఉపయోగించి ప్రయాణం చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం మేజర్ న్యూస్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి క్లయిమ్ సెటిల్మెంట్ కమిటీ మరియు రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడానికి కావలసిన జాగ్రత్తలు పాటించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో కొన్నిచోట్ల మెయింటెనెన్స్ బాలేదని, ఆయాచోట్ల ప్లాంటేషన్, లైటింగ్ చేపట్టాలన్నారు. ఎన్జీవోలు రాబోయే రోజుల్లో ఇంకా ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతివారం ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రతపై స్లోగన్స్ ప్రదర్శించాలని, కలెక్టరేట్ వద్ద డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేయాలన్నారు. నగరంలో 40 సీసీ కెమెరాల ఇన్స్టలేషన్ పూర్తి చేయాలని, దాని ఫీడ్ పోలీస్, జిల్లా కంట్రోల్ రూమ్ లోకి రావాలన్నారు. నేషనల్ హైవే హెల్ప్ లైన్ (ఎమర్జెన్సీ ) నెంబర్ 1033 పై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో పలుచోట్ల నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను నివారించాలని, నగరంలోని పోలీస్ పెట్రోల్ బంకు వద్ద ఇతర రద్దీ ప్రదేశాలలో వాహనదారులు సౌండ్ పొల్యూషన్ చేయకుండా ఉండేందుకు, అవగాహన కల్పించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలను వారం రోజులు సమయం తీసుకుని పరిష్కరించాలన్నారు. ముఖ్యమైన కూడళ్ల ప్రాంతాల్లో పార్కింగ్ ప్రాంతాలను లైట్లు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా అనంతపురం పట్టణంలో వీధుల్లో ఆవులు, కుక్కల సమస్య ఎక్కువగా ఉన్నందువలన ఈ సమస్య పరిష్కరించే విధంగా మున్సిపల్ కమిషనర్ చర్య తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, డీఎస్పీ ఆంథోనప్ప, ట్రాఫిక్ ఎస్ ఐ, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ ఓబుల్ రెడ్డి, ఈఈ ప్రసాద రెడ్డి, ఆర్టిటి కోఆర్డినేటర్ తిప్పేస్వామి, వివిధ శాఖల అధికారులు, ఎన్జీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# గో..గో..(నల్లధనం) హా..హా..!

మొదటి పేజీ తరువాయి

అనంత నగర కేంద్రంలో ఓ పాఠశాల కేంద్రంగా అక్రమాస్తిపరులను గాలం వేసేలా మాటల్లో చెప్పలేని రకరకాల నజరానాలతో రూ.వందల కోట్ల నల్లధనాన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ అధికారులు పాలకులు ఉంచేందుకు బార్లా ద్వారాలు తెరిచారు గో గో.. హా హా సిటీ వెంచర్ దారులు. ఈ అనధికారిక విల్లాల్లో సేద తీరేందుకు ఇప్పటికే సిద్ధమవుతున్నారు విలాస బాబులు. ఇంత జరుగుతున్నా అడ్డుకోవాల్సిన స్థానిక మాజీ, తాజా ప్రజా ప్రతినిధులు మొదట్లో మోకాలడ్డు పెట్టినప్పటికీ వారించిన రూ.కోట్లు విల్లాల బహుమానం వారి పాదాల వద్ద మోకరిల్లినట్లు తెలిసింది.

### అందరి పేర్లు వాడేస్తూ అదే దూకుడు బరి తెగింపు

వీరు వేసే అడ్డదిడ్డ వెంచర్లతో వ్యక్తిగత లాభాపేక్ష కోసం సమాజంలో ఎంతో విలువలున్న పలువురి పేర్లను కూడా విరివిగా వాడేస్తూ అదే దూకుడు మరింత బరితెగింపునకు పాల్పడుతున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. రూ. లక్షవ్యయంతో పత్రికా ప్రకటనలు ఇస్తూ వారంతా మా వారే అన్నట్లు కలరింగ్ చేస్తూ ఈ వెంచర్ మొదట్లో ఏకంగా జాతీయ యువనేత నారా లోకేష్ పేరును వాడుకున్నారు. ఆయన తదనంతరం ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి అప్పట్లో ఈ నల్లధనం వెంచర్ కు సంబంధించిన ఆ భూమికి భూమి పూజ చేశారని ఏకంగా ఆయన ఫోటోలు చూపిస్తున్నారు. 2019లో టిడిపి ఓడిపోయి వైసిపి రాగానే అప్పటి స్థానిక ప్రజా ప్రతినిధి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పేరును విరివిగా వాడుకున్నారు. మొదట్లో ఆమంచి పాలకుడు ఖండించాడట.. అయితే ఆయన సోదరుడికి ఓ రెండు విల్లాలు బహుమానం పుణ్యమాఅని ఆయన మద్దతు కూడగట్టుకున్నామని చెబుతున్నారు. 2024 లో వైసీపీ ఓడిపోయి మళ్లీ టీడీపీ రాగానే మునుపటి మాదిరిగానే వెంట్రుకలాగా వైసీపీ జెండా పీకేసి పసుపు జెండా ఎగరేశారట. ఈ మారు ఏకంగా రూ. 16 లక్షలు ఖర్చుచేసి ఓ దినపత్రికకు నిలువెత్తు ప్రకటనలు ఇచ్చేసి అక్రమాస్తిపరులను హా హా హా సిటీలోకి ఆహ్వానం పలికారు. ఇంకేముంది హద్దు అదుపు లేకుండా దాదాపు 100 ఎకరాలకు పైగానే భూమిలో కొన్నింటి భవనాలకు నామమాత్రపు అనుమతులు తీసుకొని కుప్పలు తెప్పలుగా అడ్డమైన కమర్షియల్ భవనాలు అందులో కట్టేస్తున్నారు. ఇది చాలదని ఆ వెంచర్ కు వెనుక వైపు ఉన్న మరిన్ని ఎకరాలను కలిపేసుకుని హా -సిటీ 2కు మరో బీజం వేశారని తెలిసింది. ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నల్లధనం, అక్రమాస్తి పరుల ఆట కట్టిస్తామని బాహాటంగా చెబుతున్నా ఇదేంటంటే ప్రశ్నించే నాథుడే అనంతలో కనుచూపుమేరలో కనిపించకపోగా వారు వెదజల్లే ఎంగిలి వెతుకులకు అర్రులు చాచారని తెలిసింది. ఇక్కడ మరో విషయం ఏమిటంటే నిఘా ఉంచాల్సిన పలువురు పోలీస్ అధికారుల నల్లధనంతో విల్లాలు అందులో ఉండడం విశేషం. నగరంలోని పలువురు ప్రముఖ వైద్యులు ఇందులో ప్లాట్లు విల్లాలు రూ.కోట్లు పెట్టి ప్రభుత్వానికి చూపని దొంగ లెక్కల తో కొనుగోలు చేయడం చూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదు. రాజకీయ పార్టీల అధినేతల పేర్లను, జిల్లాలో ఉన్నత అధికారుల పేర్లను వాడుకుంటూ ఉండడంతో వీరి అక్రమాలకు అడ్డు లేకుండా పోతుంది.

### మరోసారి కొందరి పేర్లు బహిర్గతం ఇలా...

డాక్టర్ అచ్యుత్ ప్రసాద్ 779,780, డాక్టర్ శివరామకృష్ణ లీలా డెంటల్ హాస్పిటల్ 74,75,76 విల్లాలు, డాక్టర్ జాషువా 331,332, 333 ప్లాట్స్, డాక్టర్ శ్రీనివాసులు హృదయ 362,363ప్లాట్స్, డాక్టర్ లక్ష్మీకాంత్ 385,386ప్లాట్స్, డాక్టర్ కేదార్నాథ్, డాక్టర్ బద్రీనాథ్ 395,396 ప్లాట్స్, డాక్టర్ తిమ్మరాజు, డాక్టర్ సౌజన్య 473,474 ప్లాట్స్, డాక్టర్ రోహిత్ రెడ్డి 716, 717 విల్లాలు. సర్కిల్ ఇన్స్పెక్టర్లు విజయ భాస్కర్ గౌడ్ 628విల్లా, వెంకటేశ్వర్లు 603విల్లా, నర్సింగప్ప డి.ఎస్.పి 660 విల్లా, చందు అన్న 724,725 విల్లాలు ఇలా ఒక్కరేంటి ఎందరో ఎందరో అక్రమాస్తులు సంపాదించి ఈ వెంచర్ లో పెట్టారని పక్కా విశ్వసనీయ సమాచారం.

### నల్లధనంపై చర్యలేవి?

రాప్తాడు నియోజకవర్గం , కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 248 -1బి, 248-1సీ, 248-1డి, 248-2, 248- 3 ఎ, 248-3 బి, 248 -3సి, 248-4, 249- 2ఎ, 249- 2బి, 249- 3ఎ, 249-3బి, 249- 4, 249-5 బి, 249-6, 249- 7, 250-2, 250- 3, 252-4ఎ 4బి, 252,,5బిలలో దాదాపు 100 ఎకరాలకు పైగా వెలసిన ఈ హా..సిటీలో పలువురు పోలీసు అధికారులు, పలువురు ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యులు , పలువురు రాజకీయ నాయకులతో పాటు పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వానికి చూపని రూ. కోట్లాది రూపాయలు ఆ హా'సిటీలో ప్లాట్లు, విల్లాలు కొనుగోలుకు కేటాయించారని "మేజర్ న్యూస్" అందరికీ అర్థమయ్యేలా వివరించింది. పలు డాక్యుమెంట్స్ పొందుపరిచి పలు కథనాలు ప్రచురించింది. అయితే చర్యలు తీసుకోవాల్సిన జిల్లాలోని దర్యాప్తు, నిఘా సంస్థల వ్యవహార శైలి కంటి తుడుపు చర్యలకే పాలకుల ఒత్తిళ్ల కారణంగా పరిమితం కావడాన్ని గమనించిన మేజర్ న్యూస్ ఉన్నతంగా ఏపీ స్థాయిలో ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసేలా చొరవ చూపింది.

### నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన కథనాలు..

జూన్ 28న హా హా హా.. సిటీ పలు బ్యాంకుల్లో మాయా రుణాలు!, జూన్ 25 ఆట కదా కేశవా...! జూలై 2న రూ.100 కోట్ల నల్లధనంపై ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా!, జూలై 10న అందరూ దొంగలే!, హా సిటీలో ఉలిక్కిపడ్డ వైద్యులు అంటూ పలు కథనాలను ఎంతో సాహసోపేతంగా ప్రభుత్వానికి రూ.కోట్లలో జరుగుతున్న నష్టాన్ని, ప్రభుత్వ ఆదాయపన్ను, జీఎస్టీ శాఖలకు ముసుగేసి సంపాదించుకుంటున్న వక్రమార్కుల అక్రమాస్తులను ప్లాట్ నెంబర్లు, విల్లాలతో పాటు సర్వే నంబర్లను బహిర్గతం చేశాము. అయితే ఎన్ని చేసినా ఎన్ని ఆధారాలతో కథనాలు ప్రచురించిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మొద్దు నిద్ర నటించడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. ఇప్పటికైనా జిల్లా, రాష్ట్ర స్థాయిలో దర్యాప్తు, నిఘా సంస్థలు చర్యల దిశగా అడుగులు వేస్తాయని ఆశిద్దాం.

## కర్నాటక లిక్కర్ జిల్లాలోకి ప్రవేశించకుండా ప్రత్యేక నిఘా వేయండి

### - జిల్లా సరిహద్దుల్లో తనిఖీలు ముమ్మరం చేయండి - జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాయదుర్గం అర్బన్, రాయదుర్గం రూరల్ పోలీస్ స్టేషన్ లను శుక్రవారం జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పోలీసు స్టేషన్ల లోని లాకప్ గదులు, రిసెప్షన్, కంప్యూటర్ రూమ్, జీ.డి మరియు రికార్డుల నిర్వహణ, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీసు స్టేషన్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ రెండు పోలీసు స్టేషన్ల పరిధిల్లో ఉన్న గ్రామాలలో తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఎక్కడా లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాహనాల తనిఖీలు తప్పకుండా నిర్వహించాలన్నారు. నేరాలను అరికట్టేందుకు గస్తీ ముమ్మురం చేయాలని... మట్కా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజల ఫిర్యాదులను చట్ట పరిధిలో పరిష్కరించాల న్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా మరియు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, రాయదుర్గం అర్బన్, రూరల్ సి.ఐ లు శ్రీనివాసులు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.



## తండాల్లో వసతులు మెరుగుపరచండి

### - కలెక్టర్‌ను కలిసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు..

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని గిరిజన తండాల్లో నెలకొన్ని సమస్యలు పరిష్కరించి, మౌళిక వసతులు మెరుగు పరచాలని కలెక్టర్ చేతన్ ను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ కోరారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.జిల్లాలో తండా లకు రహదారి సౌకర్యం ఏర్పాటు చేయాల న్నారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి తండాకు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శ్మశాన వాటికకు తగిన స్థలం కేటాయింపు, వసతి గృహాల్లో సమస్యలు, స్కూళ్ళ, హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, జిల్లా కేంద్రంలో గిరిజన భవన్ ఏర్పాటు అంశాలను ప్రస్తావించారు. కార్యక్రమంలో మల్లికార్జున నాయక్, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి మోహన, ఎస్ఓ శ్రీనివాసనాయక్ లు ఉన్నారు.

## శిర్పి గ్రామంలో 'డ్రైడే ఫ్రైడే' కార్యక్రమం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శిర్పి గ్రామ పంచాయతీ నందు పలు కాలనీలలో "డ్రైడే- ఫ్రైడే కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి రవికుమార్, విద్యా సంక్షేమ సంచాలకులు సాయి శ్రీ, గ్రామ పశువర్ధక సహాయకులు సుదర్శన్ పలు కాలనీలో ఇంటింటికీ వెళ్లి కాలనీలో అపరిశు



భ్రంగా ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో నీటిని తొలగించడం ప్రతి ఇంటిలోన నీటి నిలువ లేకుండా డ్రై చేయడం, సీజనల్ వ్యాధులైన డయేరియా, మలేరియా మరియు డెంగ్యూ వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ

**గుత్తి, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ పెళ్లి రోజు సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు బ్రెండ్ పండ్లను పంపిణీ చేశారు. టిడిపి నాయకులు గుత్తి



ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ అదేశాల మేరకు టిడిపి నాయకులు ప్రతాప్ శీనా, రమేష్, అసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ యల్లప్ప అద్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు అసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెండ్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ చౌదరి. సంజీవరాయుడుతో పాటు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ కార్యకర్తకు రూ.40,700ల చెక్కు అందజేత

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా పవన్ కళ్యాణ్ శు క్రవారం గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం బసినేపల్లి తండా నందు లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి గత ఆరు నెలల క్రితం ప్రమాదపు శాత్తు యాక్సిడెంట్లో గాయపడటం జరిగినది. ఇది తెలుసుకున్న నియోజకవర్గం



ఇంచార్జ్ వాసగిరి మణికంఠ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్న కారణంగా ఇతనికి పార్టీ ఆరోగ్య భీమా ద్వారా జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అతని కుటుంబానికి అండగా దాదాపు 40వేల700రూపాయలు చెక్కు రూపంలో అతనికి అతని ఇంటికి వెళ్లి జనసేన పార్టీ వారి తరపున అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, పట్టణ జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు, మండల జనరల్ సెక్రెటరీ గోరంట్ల నాగయ్య, చిరంజీవి ఫ్యాన్సీ సీనియర్ అభిమాని నాగప్ప, మండల కార్యదర్శి మిద్దె ఓబులేష్, ఉబిచర్ల హసేన్, ధనుంజయ, కార్తీక్, మురళి నాయక్, లక్ష్మణ్ నాయక్, అఖండ భాష మరియు గుంతకల్లు నాయకులు గాజుల రాఘవేంద్ర, కసాపురం నంద, సుబ్బయ్య, కథల వీధి అంజి, కృష్ణ, పార్ష, లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సమీక్ష సమావేశం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిఎస్‌డబ్ల్యుఎస్ డిస్టిక్ ఇంచార్జ్ వారి ఆదేశాల మేరకు, స్థానిక ఎంపిడివో కార్యాలయం నందు వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సుబ్బరాజు శుక్రవారం సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎన్‌టిఆర్



భరోసా పెన్షన్ స్కీమ్ క్రింద ప్రభుత్వము నుండి నూతనగా వెల్లవడిన మార్గదర్శకాలను వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ లాగిన్ లో సచివాలయ సిబ్బందిని మ్యాపింగ్ చేయడం, పెన్షన్ పంపిణీ కార్యక్రమాలపై సమీక్ష మరియు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, విస్తరణ అధికారి మాధవరెడ్డి. వెల్ఫేర్ అండ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు అమ్మన్ తాజ్, దేవేంద్ర, సాయిరాం, దస్తగిరి, శివ రుద్ర హరిబాబు, అమర్నాథ్, శివప్ప, సాయి శ్రీ, రామ్మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ సర్పంచ్ ఎర్రగుడి నాగిరెడ్డి మృతి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగడి గ్రామం లో మాజీ సర్పంచ్ నాగిరెడ్డి(86) శుక్రవారం మృతి చెందారు. గతంలో ఎర్రగుడి గ్రామానికి చిప్పగిరి నాగిరెడ్డి 25సంవత్సరాలుగా సర్పంచి పదవిని చేపట్టారని, ఎస్సీ, బీసీ కాలనీలకు 12ఎకరాల సొంత భూమిని పంపిణీ చేశాడని గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేశాడని అంతేగాక కాంగ్రెస్ మరియు వైయస్సార్ పార్టీ కోసం తన వంతు కృషి చేశాడనీ తెలిపారు. మృతి





చెందిన మాజీసర్పంచ్‌కు భార్య లక్ష్మీదేవి కుమారులు బ్రహ్మానందరెడ్డి, భాస్కర్ రెడ్డి ఉన్నారు. మృతి చెందిన మాజీ సర్పంచ్ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు నివాళులర్పించిన వారిలో వీరన్న, సర్పంచ్ ప్రకాష్ రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, శివలింగప్ప, కన్వీనర్ మచ్చన్న, అంగిడిఎర్రి స్వామి, నరిగన్న తదితరులు ఉన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఇంటింటి సర్వే

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి ఒకరి శాపంతోనా, గత జన్మ పాపం వలనో, ఇతరత్రా కర్మఫలం వలన రాదని, లేప్రే అనే మైక్రో బ్యాక్టీరియా వలన సమాజంలో ఎవరికైనా కుష్టు వ్యాధి సో కవచ్చని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ తెలిపారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నింబగల్ గ్రామంలో డాక్టర్ పివి అనికేత్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్యా బోధకులు మాట్లాడుతూ జూలై 18 నుంచి ఆగస్టు 2 వరకు కుష్టు వ్యాధి బాధితులను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆరోగ్య సిబ్బందిని 21 బృందాలుగా ఏర్పరిచి కుష్టు వ్యాధి గుర్తింపుకు పకడ్బందీ చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రతి బృందంలో ఒక ఆశా, ఒక మగ వాలంటీర్ సర్వేలో పాల్గొంటారని గుర్తు చేశారు. సర్వేలో కుష్టు వ్యాధి లక్షణాలను కలిగిన బాధితులను గుర్తించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపడం జరుగుతుందన్నారు. డాక్టర్లు వ్యాధి నిర్ధారణ తర్వాత అవసరమైన మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూయలేక



పోవడం లాంటివి కుష్టు వ్యాధి లక్షణాలుగా పరిగణించాలని చెప్పారు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు లభిస్తాయని, క్రమం తప్పకుండా మందులు వినియోగిస్తే కుష్టు వ్యాధి పూర్తిస్థాయిలో నయం అవుతుందని తెలిపారు. వ్యాధిని తొందరగా గుర్తించినట్లయితే అంగవైకల్యం కలగకుండా ముందస్తు వైద్యానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, ఆరోగ్య సహాయకులు ఎం. ప్రసాద్ రావు, ఏఎన్ఎం నాగమ్మ, ఎంఎల్‌హెచ్‌పి మౌనిక, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో గ్రామ సభలు

**-కౌలు కార్డు దరఖాస్తుపై అవగాహన**

**గుంతకల్లు అర్బన్, మేజఱ్ న్యూస్ :** 'కౌలు కార్డు' అవగాహన సదస్సులో భాగంగా దోనిముక్కల, కసాపురం నందు మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో కౌలుకు రైతుల భూములను సాగు చేసే వారికి కౌలు కార్డు అప్లై చేసుకొనే అవకాశం కల్పించడం జరిగినదని, ప్రభుత్వ పథకాలు అయిన అన్నదాత సుకీభవ, పంట నష్ట పరిహారము, పండించిన పంటలను ప్రభుత్వానికి అమ్ముకోవడానికి, తదితర పథకాలు రావాలంటే కౌలు కార్డు తప్పనిసరి అని, భూ యజమాని పాసు పుస్తకము, ఆధార్ కార్డు, కౌలు రైతు ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని రైతు సేవ కేంద్రము యందు వెళ్లి అప్లై చేసుకోవాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ తరుపున హరిత అనంత కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రైతులు టేకు, ఎర్రచందనం తదితర మొక్కలను



నాటుకొనే వారు పేర్లు నమోదు చేస్కోని, ఒక్కో మొక్క రూ.10లు వెచ్చించి కొనుగోలు చేసి పొలం గట్లల్లో బండ్ ఫార్మింగ్ ద్వారా చెట్లను నాటి వర్షాభావ పరిస్థితులను అధిగమించేదుకు తోడ్పడాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది తిరుపాలు, భార్గవ్ వి.ఆర్.ఓలు పవన్, వెంకటేశు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు రక్తహీనత పట్ల విస్తృత అవగాహన కలిగి ఉండాలి

**- వైద్యాధికారి డాక్టర్ తేజస్వి**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థినిలు రక్తహీనత పట్ల విస్తృత అవగాహన కలిగి ఉండి, రక్తహీనత నిర్మూలనకు అవసరమైన జాగ్రత్తలు అనుసరించాలని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని స్థానిక తట్రగల్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ ఓ ధనలక్ష్మి పర్యవేక్షణలో స్టాప్ డయేరియా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు వైద్యాధికారి డాక్టర్ తేజస్వి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషితంతో



కూడిన నీరు, ఆహారం తీసుకుంటే అతిసార కేసులు ప్రభలే అవకాశం ఉందని తెలిపారు. డయేరియా కేసులు రాకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇందులో భాగంగా భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. అతిసార బారిన పడకుండా ఓఆర్ఎస్ ద్రావణం, జింకు మాత్రలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీలమ్మ, ఏఎన్ఎం వరలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి నిర్మల, ఆశా వర్కర్లు ఎంపీ రుద్రమ్మ, పి. వీరభద్రమ్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**-ఎఫ్డిపి నోడల్ అధికారి డా సుజాత**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఎఫ్‌డిపి నోడల్ అధికారిని డాక్టర్ సుజాత మరియు డిపిఎమ్ఓ డా రవిశంకర్ శుక్రవారం తనిఖీ చేశారు.




ఈ కార్యక్రమంలో అధికారులు ఆరోగ్య కేంద్రంలోని వైద్యులకు మరియు వైద్యసిబ్బందికి మాతృ, శిశు మరణాలు తగ్గించడానికి ప్రత్యేక దృష్టి సారించాలని మరియు ప్రాథమిక ఆరోగ్యా కేంద్రంలోని రిజిస్టర్, నివేదికల్ని పరిశీలించడం జరిగింది. అదేవిధంగా జాతీయ ఆరోగ్య ప్రోగ్రామ్స్ స్టాప్ అతిసారం(డైయరియా) మరియు కీటక జనిత వ్యాధుల నిర్మూలన గురించి విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్యులకు, వైద్యసిబ్బంది ఆదేశించారు, మరియు లేప్రసీ సర్వే పకడ్బందీగా చేయాలని, సికిల్ సెల్ ఎనీమియా గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ లోకేష్, డాక్టర్ ప్రియాంక, సూపర్వైజర్ వెంకటరమణ వైద్య సిబ్బంది విజయ్ కుమార్, వసంత, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర జలాల ప్రవాహానికి అడ్డంకులు తొలగింపు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** హెచ్ఎల్‌సి ప్రధాన ఎగువ కాలువ నుంచి పీఏబీఆర్ జలా శయానికి తుంగభద్ర జలాలను మళ్లించేందుకు మోపిడి లింకు కాలువ వద్ద ఉన్న అడ్డంకులను శుక్రవారం హెచ్ ఎల్ సి



అధికారులు తొలగించారు. మోపిడి వద్ద ఉన్న లింకు కాలువ హెడ్ రెగ్యులేటర్ వంతెన నాలుగేళ్ల క్రితం కూలిపోయింది. గత నాలుగేళ్ల వైకాపా ప్రభుత్వం మోపిడి డీప్ కట్ వంతెన పునర్ నిర్మాణానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. హెచ్ ఎల్ సి అధికారులు పీఏబీఆర్ వైపు తుంగభద్ర జలాల నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న శిథిలాలను కనీసం తొలగించిన పాపాన పోలేదు. తాజాగా హెచ్ఎంసి ప్రధాన కాలువకు తుంగభద్ర జలాలను మళ్ళించారు. దీంతో అధికారులు మోపిడి లింకు కాలువ వద్ద ఉన్న శిథిలాలను తొలగించారు. అక్కడక్కడ నెలకొన్న అడ్డంకులకు మరమ్మత్తు పనులు చేపట్టారు. నేడు (శనివారం) మోపిడి వద్ద ఉన్న లింకు కాలువ రెగ్యులేటర్ వద్దకు తుంగభద్ర జలాలు రానున్నాయి.

## గుర్తింపు కార్డులు పొందిన కౌలు రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి

**– రూరల్ మండల వ్యవసాయ అధికారి జే శశికళ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సొంత భూమి లేకుండా కౌలుకు పంటకు తీసుకున్న సాగు చేసుకుంటూ గుర్తింపు కార్డులు పొందిన రైతులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందవచ్చునని రూరల్ మండల వ్యవసాయ అధికారిని జే శశికళ తెలియజేశారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం సోములదొడ్డి, తాటిచర్ల ఆర్.ఎస్.కె పరిధిలోని గ్రామాలలో కౌలు రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారిని జే శశికళ మాట్లాడుతూ స్వంత భూమి లేకుండా కౌలుకు సాగు చేస్తున్న ప్రతి రైతు కూడా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. గుర్తింపు కార్డు పొందిన కౌలు రైతులకు కూడా పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారము, క్రాఫ్ ఇన్సూరెన్స్ ఇలాంటి ప్రతి ప్రభుత్వ పథక లబ్ధి పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రెవిన్యూ అధికారి, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి బి.మురళీకృష్ణ , గ్రామ ఉద్యాన సహాయకులు జయచంద్రారెడ్డి ,లోకేశ్వరి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నిత్య సురభి సేవలు ఎనలేనివి...

**– ట్రస్ట్‌కు విశ్రాంత ఉద్యోగి విరూపాక్షయ రూ. 10 వేలు వితరణ**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి వృద్ధాశ్రమం రెవెన్యూ కాలనీ అనంతపురం ఆశ్రమంలో ఉంటున్న విశ్రాంత ఉద్యోగి రెవెన్యూ శాఖ విరూపాక్షయ్య నిత్య సురభి సేవా కార్యక్రమాలను గుర్తించి పుట్టినిల్లు ఆశ్రమం నిర్వహణ కోసము ఏ కార్యక్రమం అయినా సరే తాను ఇచ్చిన పదివేలను ఉపయోగించాలని సంతోషంగా విరాళంగా ఇచ్చారు. శుక్రవారం ఆశ్రమంలో ట్రస్ట్ చైర్ పర్సన్ నిర్మల మురళి మాట్లాడుతూ... ఆశ్రమంలో ఉన్న వారిని పలకరించడానికి వారికి చిన్న చిన్న వ్యాయమములు ఆక్యు ప్రెజర్ గురించి తెలియజేస్తూ ఒక రోజంతా ఆశ్రమంలో ఉండి వారిని పరామర్శిస్తూ గడిపామన్నారు. విరూపాక్షయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పెద్దవారు పాల్గొన్నారు.

## పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించండి

**– గుత్తి ఏడీఏ వెంకటరాముడు**




పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని రైతులు ఖరీఫ్లో పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటిం చాలని గుత్తి ఏడీఏ వెంకటరాముడు పేర్కొన్నారు. మండలంలోని కండ్లపల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో పొలంబడిపై అవగాహన, గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడ కాన్ని తగ్గించాలన్నారు. ఆరోగ్యకరమైన పంటలను పండించాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని సాధించడంపై పలు సలహాలు, సూచనలు చేశారు. అలాగే రైతులు పండించే వేరుశనగ, కంది, కొర్ర, వరి తదితర పంటల సాగులో తెగుళ్ల నివారణ, ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మట్టి నమూనాలను సేకరించి పరీక్షించి వాటి ఫలితాల ఆధారంగా ఎరువుల వాడ కాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి లీనావసు ంధర, ఏఈఓ శ్రీనివాసరావు, ఎంపీఈఓ రామాంజనేయులు, వీఏఏ వర్ష, రైతులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించండి

**– ఈఓఆర్డీ శశికళ**

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత తప్పక పాటించాలని ఈఓఆర్డీ శశికళ పేర్కొన్నారు. మండలంలోని కాళాపురం, గజరాంపల్లి గ్రామాల్లో శుక్రవారం డ్రై డే పాటించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంకులను శుభ్రపరి చారు. అనంతరం వీధులలో పేరుకుపోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. డోర్ టూ డోర్ డ్రైడే చేపట్టారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో



పాటు పరి సరాల పరిశుభ్రతను బాధ్యతగా భావించాలన్నారు. అప్పుడే వ్యాధుల బారిన పడకు ండా కాపాడవచ్చునని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యద ర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# గత ఐదేళ్ల పాలనంతా చీకటి రోజులే..

**– నిత్యం హత్యలు, దాడులు, కేసులతోనే పాలన సాగింది**
**– లా అండ్ ఆర్డర్ శ్వేత పత్రంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఏపీలో గత ఐదేళ్ల పాటు జరిగిన పాలనంతా చీకటి రోజులను తలపించిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఏపి అసెంబ్లీలో గత ఐదేళ్ల అరాచక పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు లా అండ్ ఆర్డర్ శ్వేత పత్రం విడుదల చేసిన సందర్భంగా ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజలు పడిన కష్టాలు.. ప్రతిపక్షాలు ఎదుర్కొన్న హింసా రాజకీయాలు అన్నీ ఇన్నీ కావన్నారు. అక్కడా ఇక్కడా అన్న తేడా లేకుండా రాష్ట్రమంతా ఇదే పరిస్థితి కనిపించందన్నారు. జగన్ పాలనలో 300 మంది బీసీల హత్యకు గురైతే.. ఎస్సీలపై 10,377, మహిళలపై 89,875 నేరాలు జరిగాయన్నారు. ఈ అంకెలే జగన్ అరాచకాన్ని తెలియజేస్తున్నాయన్నారు. అసలు తమకు అన్యాయం జరిగిందని ఎవరైనా గొంతెత్తితే.. వారినే నేరస్థులుగా చిత్రీకరించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ హత్యాకాండ, హింసాత్మక సంఘటనలు, చట్టాన్ని కూడా అతిక్రమించి చేసిన



సంఘటనలు రాష్ట్రాన్ని వెనక్కు నెట్టాయన్నారు. ఇవన్నీ చూసిన పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టకుండా వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతలు, హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు, గంజాయి, డ్రగ్స్ దిగుమతితో ఆంధ్రప్రదేశ్ ఎంత నష్టపోయిందో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్లకు కట్టేలా వివరించారన్నారు. శాంతి భద్రతల విషయంలో చంద్రబాబు నాయకత్వంలో నూతన అధ్యాయం ప్రారంభించబోతున్నామని దగ్గుపాటి అన్నారు. సీఎం చంద్రబాబు ఆధారాలతో జగన్ ఆరాచకాలను వెల్లడించడంతో జగన్ గొంతులో వెలక్కాయ పడినట్టైందన్నారు. అందుకే సింగల్ కెమెరా ముందు అడ్డంగా వాదిస్తున్నారన్నారు. జగన్ కు ధైర్యం ఉంటే అదే అంశాల్ని అసెంబ్లీకి వచ్చి చెప్పాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సవాల్ విసిరారు.

# సమిష్టిగా పనిచేసి జిల్లా పోలీసుశాఖకు మంచిపేరు తీసుకొద్దాం

**– శాంతిభద్రతల పరిరక్షణలో అందరం మమేకమై జిల్లాను ప్రశాంతంగా ఉంచుదాం**
**– పరేడ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఈరోజు జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఏ.ఆర్ సాయుధ బలగాలు, మరియు హెూంగార్డులు నిర్వహించిన పరేడ్ ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. పరేడ్ బాగా చేశారు. యూనిఫాం సర్వీస్ లో ఏ.ఆర్ , హెూంగార్డులు సివిల్ పోలీసులతో పాటు ప్రాధాన్యతగా సేవలు అందిస్తున్నారు. చాలా బాధ్యతగా విధులు చేస్తున్నారు. ప్రిజినర్స్ ఎస్కార్ట్, గార్డు విధులతో మొదలుకొని అన్నిరకాల విధులు అంకితభావంతో చేస్తారు. అనంతపురం జిల్లా ఏ.ఆర్ పోలీసులకు రాష్ట్రంలోనే ప్రత్యేకత ఉంది. క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తారనే భావన ఉంది. ఇంకా బాగా పని చేయండి మీ విధులు, సంక్షేమం, మీ సమస్యల పరిష్కారం గురించి కృషి చేస్తాను. అందరికీ సమాన విధులు ఉండేలా చేస్తాం. ఒత్తిడి తగ్గించేందుకు కృషి చేస్తాం. సమాజంలో యూనిఫాంకు మంచి విలువలు ఉన్నాయి. పోలీసుశాఖకు చెడ్డపేరు తెచ్చేవిధంగా ఎవరూ ప్రవర్తించరాదు. యూనిఫాం ధరించి విధుల్లో ఉన్నప్పుడు పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా మసలుకోవాలి. ప్రజలతో ఉన్నప్పుడు మంచిగా మెలగాలి. పనిష్మెంట్ లు ఇచ్చి పని చేయించుకోను. కానీ... అంతదాకా తీసుకురాకండి. మీరంతా నా వాళ్లు. మనమంతా ఒక కుటుంబం అనే భావనలో ఉంటాను. ప్రిజినర్స్ ఎస్కార్ట్, పికెట్ విధుల్లో ఎలా ఉండాలో సూచనలు చేశారు. సివిల్ పోలీసులు, ఏ.ఆర్ పోలీసులు సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అందరూ ఆరోగ్యం పట్ల



జాగ్రత్తలు తీసుకోవాలి. ఆరోగ్యం మెరుగదల మరియు ఫిజికల్ ఫిట్నెస్ కోసం ప్రతీరోజూ గ్రౌండు, ప్రాక్టీస్ వదలకూడదు. మీ ఆరోగ్యం బాగుంటునే మీ కుటుంబం కూడా బాగుంటుందని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటేనే విధుల్లో సమర్ధవంతంగా పని చేయవచ్చు. ఆతర్వాత... ఏ.ఆర్ , హెూంగార్డులను ముఖాముఖిగా మాట్లాడి వారి విధుల్లో మరియు ఆరోగ్య, విద్య, తదితర అంశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ .విజయభాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజ, ఆర్.ఐ లు మధు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, పలువురు ఆర్ ఎస్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడులో.. కదులుతున్న అక్రమాల డొంక!

మొదటి పేజీ తరువాయి

మరెందరో తిన్నింటివాసాలు లెక్కపెట్టే నేతలు, నేతల చాటు అవినీతిమంతులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### అవినీతిలో అధికారుల తొండాట !

అది నాకు సంబంధం లేదు. ఇది వీరికి సంబంధం. ఆయన సెలవులో ఉన్నాడు. మేం విచారణ జరుపలేం. మాపై అదే పాత రాజకీయ నేతల ఒత్తిళ్లు ఉన్నాయి. అని అధికారులు ఒకరిపై ఒకరు అవినీతిపరులపై చర్యలు తీసుకోకుండా అవినీతిలో తొండాట ఆడుతున్నారనీ తెలిసింది. నాడు నేడలో చోటు చేసుకున్న అవినీతికీ సంబంధించి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మిని వివరణ కోరగా తనకు సంబంధమే లేదని, తాను కేవలం ఆ పాఠశాలలకు సంబంధించిన హెచ్ఎం లకు మాత్రమే ఉన్నత అధికారి అని, కనీసం పాఠశాలలు పర్యవేక్షణ చేయాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలు లేనిదే చేయలేననీ చెప్పకనే చెబుతూ నాడు నేడులో జరిగిన అవినీతి అంతటికి అప్పటి జడ్పీ సీఈఓ లు, ఎస్ ఎస్ ఏ పీ ఓ లే కారణం అంటూ దాటవేత ధోరణి అవలంబించడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనా మేజర్ న్యూస్ కు పాఠశాలలకు సంబంధించిన నాడు నేడు పనులో జరిగిన అవినీతి ఒక్కొక్కటి అందుతూ ఉండడం విశేషం. అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించే సమాచారం మేరకు మరిన్ని కథనాలు ప్రచురిస్తామని తెలియజేస్తున్నాం.

## ప్రజలకు ఉపయోగపడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు ఉపయోగపడే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి
జెసిబి యంత్రాలు నడుపుట, వరి కోత యంత్రాల నడుపుట, మేనేజ్మెంట్, అసిస్టెంట్ సర్వేర్, గ్రౌండ్ నెట్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్స్ తదితర అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.మహిళలు మరియు ఇతర అట్టడుగు వర్గాలను చేర్చుకోవడంపై దృష్టి సారించి మానవ వనరుల సరఫరాను సరిపోల్చడానికి వార్షిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ ఖయ్యుమ్, డిఆర్డిఏ.పిడి నరసయ్య, పరిశ్రమ శాఖ జీఎం చాంద్ బాషా, ఎల్డిఎం రమణ కుమార్, వ్యవసాయ శాఖ ఏవో సుబ్బారావు, ఎస్సీ సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్, కియా కంపెనీ ప్రతినిధి జి రవి శంకర్, మెప్మా ప్రతినిధి వసుదేవ రెడ్డి, చేనేత శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ ఏ ఈవో గీత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

మడకశిర ,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో రైతు రామకృష్ణారెడ్డి పొలంలో లెవెన్ కె.వి లైన్ చేతికి అందే విధంగా ఉండడంతో రైతు భయ అందో నలకు గురువతున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కాబట్టి గాలికి వైర్లు తెగిపడు తాయని,. ఏ క్షణం ఏమీ జరుగుతుందో అని తన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,తగిన చర్యలు తీసుకోవాలని రైతులు,స్థానిక ప్రజలు కోరారు.

## డంపింగ్ యార్డులు పరిశీలించిన బిజెపి నాయకులు



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం రూరల్ పరిధిలోని తుమ్మల గ్రామ పంచాయతీ సమీపాన ఉన్న డంప్ యార్డ్ని శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయ ప్రతినిధులు పరిశీలించారు. అనంతరం మల్లేనపల్లి గ్రామంలో డ్రైనేజీ కాలువను కూడా పరిశీలించారు. డ్రైనేజీ కాలువ మొత్తం చెత్తాచెదరంతో నిండిపోయి దుర్వాసన వస్తోందని, అపరిశుభ్రత కారణంగా దోమలు ఎక్కువయ్యి వ్యాధులు ప్రబలుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేశారు. దీంతో మంత్రి ప్రతినిధులు హరీష్ మల్లికార్జున తదితరులు అక్కడ నెలకొన్న పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకు న్నారు. మంత్రి ప్రతినిధులు ఆ గ్రామ సచివాలయ ఉద్యోగులను అక్కడికి పిలిపించి అక్కడ నెలకొన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

## ప్రజాబలం సంస్థకు నోటు పుస్తకాలు అందజేత



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రజాబలం విద్యార్థి సంస్థకు 20 మంది విద్యార్థులకు సరిపడా నోట్ పుస్తకాలను ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ వరదరాజులు ఉచితంగా అందజేశారు. మనకు తెలియకుండానే ఎన్నో వృధా ఖర్చులు చేస్తుంటామని వాటిని కొంచెం తగ్గించుకొని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పుస్తకాలను అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ వరదరాజులు కు ప్రజా బలం విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు రమావత్ చందు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎస్పీ గ్రీవెన్స్

**– 45 మంది పోలీసు సిబ్బంది నుండీ పిటీషన్లు స్వీకరణ ...**

**– సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జిల్లాలోని పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఈరోజు గ్రీవెన్స్ నిర్వహించారు. బదిలీలు, సస్పెన్షన్ రీఓక్ మరియు ఇతర సమస్యలపై సిబ్బంది పిటీషన్లు అందజేశారు. సర్వీస్ రూల్స్ ప్రకారం పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్బీ సి.ఐ ఇందిర, జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ శంకర్, సూపరింటెండెంట్లు ప్రసాద్, సావిత్రి, ఎస్పీ సిసి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, శ్రీనివాసుల నాయుడు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

**– నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు చేపట్టాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.నగరంలోని 42,48వ డివిజన్ల పరిధిలో శుక్రవారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం ఫ్రైడే డ్రై డేలో భాగంగా పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. ఆయిల్ బాల్స్ వేయడం వల్ల దోమలు ఉత్పత్తి కాకుండా ఉంటాయన్నారు. అనంతపురం నగరం పరిధిలో వర్షం నీరు, మురుగునీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలుతున్న నేపథ్యంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.నిరంతరం ఫాగింగ్ చేపట్టడంతో పాటు మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు.పారిశుధ్య మెరుగునకు ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. బైపాస్ రోడ్డులో డ్రైనేజీ చెత్తతో నిండిపోవడంతో మురుగునీరు ముందుకు వెళ్లకుండా నిలబడడంతో ప్రజలు ఇబ్బంది పడే ప్రమాదం ఉందని వెంటనే గ్యాంగ్ వర్క్ ద్వారా కాలువ శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీనివాసులు,రహంతుల్లా, కమల్ భూషణ్,నాయకులు చింతకుంట మధు,ఎమ్ హెచ్ ఓ విష్ణుమూర్తి, డాక్టర్ కావ్య,మలేరియా నిర్మూలన అధికారి మద్దయ్య, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హరిత అనంత మా ధ్యేయం.. మా సంకల్పం

**– "హరిత అనంత అమ్మ" పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ వ్యవస్థాపకులు అనిల్ కుమార్**



అనంతపురం కార్పొరేషన్ ,మేజర్ న్యూస్ : జీవుల మనుగడకు పర్యావరణ సమతుల్యత ఎంతో ముఖ్యం. మనుషులు, ఇతర జీవుల జీవనానికి ఆయువుపట్టే పర్యావరణం. జీవ వైవిధ్యం కోల్పోవడం వల్ల జరిగే అనర్థాలు కళ్లారా చూస్తున్నాం. మన అవసరాలకు కావాల్సిన వస్తువుల తయారీకి చెట్లు, ఇతర జీవ, జలరాశులను పరిశ్రమల ఏర్పాటుతో చిన్నాభిన్నం చేస్తున్నాం. ఈ నేపథ్యంలో భావితరాలు ఆరోగ్యంగా జీవించాలని తలచారు.. పర్యావరణ పరిరక్షణకు తన వంతు కృషి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు.. ఆనంతపురం నగరానికి చెందిన అనిల్ కుమార్..

అనంతనగరం హరిత నగరంగా తీర్చిదిద్దాలని దానికి ఏమి చేసేదా నికైనా సిద్ధంగా ఉన్నానని అనంతపురం అనిల్ కుమార్ తెలిపారు నగరంలోని అనంతపూర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఉచిత పండ్ల మొక్కల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సుమారు 32 లక్షల రూపాయలు విలువ చేసే పండ్ల మొక్కలను కర్ణాటక నుంచి తెప్పించి నిన్నటి నుంచి వాటిని ప్రజలకు ఉచితంగా పంచుతూ వాటి సంరక్షణ బాధ్యత తీసుకొని వివిధ పాఠశాలల్లో కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో "హరిత అనంత అమ్మ" పేరు మీద ఒక మొక్క అనే కార్యక్రమం నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఈరోజు సుమారు 2000 మామిడి మొక్కలు జమైకన్ పేపర్ మొక్కలు నేరేడు మొక్కలు దానిమ్మ మొక్కలు ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి కార్పొరేటర్ ఇన్చార్జి కమిషనర్ మూర్తి మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది కాలేజీ పిల్లలు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరగవలసిన ఈ కార్యక్రమం విశేష స్పందనతో కేవలం 90 నిమిషాల్లో అన్ని మొక్కలు అయిపోవడం అనంత ప్రజలు హరిత అనంతను ఎంతగా కోరుకుంటున్నారో అనేదానికి అర్థమవు తోంది .ఈ సందర్భంగా అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపుమేరకు ఆయనకు పచ్చదనం చెట్ల మీద ఉన్న మక్కువ మేరకు గ్రీన్ ఆర్మీ డిస్కవర్ అనంతపురం వీలైనంతవరకు ఆ మహాయజ్ఞంలో పాల్గొనాల ని నిర్ణయించుకొని ఈ మొక్కల నాటే కార్యక్రమం మరియు పంపిణీ కార్యక్రమం ఇంత భారీ స్థాయిలో చేస్తున్నట్టు వెల్లడించారు. 60 రోజుల్లో సుమారు 24 వేల మొక్కలు పంపిణీ చేయడం అలాగే మరో 15 వేల మొక్కలు నాటడం టార్గెట్ గా పెట్టుకున్నారని వెల్లడించారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు విస్తారంగా కురుస్తాయని రైతులకు పంటలు బాగా పండుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా ఇంటికి ఆరు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నగరంలో అత్యధిక మొక్కలు నాటి పర్యావరణానికి ఆదర్శంగా అనంత నగరం తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## రైతులకు రాయితీలు, ఇవ్వాలని వినతి

**– మంత్రుల్ని కలసిన మడకశిర ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ**



మడకశిర, మేజర్ న్యూస్ : నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టు రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలను గతంలో తెదేపా హయాంలో ఇచ్చిన విధంగా మరలా ఇవ్వాలని మడకశిర ఎమ్మెల్యే ఏం. ఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడుకి వినతిపత్రం అందజేశారు . శు క్రవారం వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కె అచ్చం నాయుడుని కలిసిన మడకశిర ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిశారు . ఈ సందర్భంగా అమరాపురం వద్ద వక్క మార్కెట్ నిర్మాణం, నియోజక వర్గానికి ప్రత్యేక గుర్తింపు పొందిన పట్టు రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలను గతంలో తెదేపా హయాంలో ఇచ్చిన విధంగా మరలా ఇవ్వాలని, అలాగే ఎం.పి.ఇ.ఓ లుగా విధులు నిర్వహిస్తున్న వారిని అంతర్ జిల్లా బదిలీల నుండి తప్పించాలని కోరారు . గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో అమరాపురం కేంద్రంగా వక్క మార్కెట్ నిర్మాణానికి జి. ఓ ఆర్. టి నెంబర్ 301 మంజూరు చేస్తూ 3.66 కోట్ల నిధుల్ని అప్పట్లోనే కేటాయించరని ,కానీ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వలన మార్కెట్ పనులు ప్రారంభానికి కూడా నోచుకోలేదని తెలిపారు . ఇప్పుడు మరలా తెలుగుదేశం పార్టీ హయాంలో మార్కెట్ నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చం నాయుడు కి విన్నవించారు. అదేవిధంగా నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన మల్బరీ సాగు చేసే రైతులను కూడా గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం చేసిందని . గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పట్టు రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చిన విధంగా ఇప్పుడు కూడా మల్బరీ షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి లభించే సబ్సిడీ ను పెంచాలన్నారు . అన్ని రకాలుగా రైతులను ఆదుకోవాలని మంత్రి ని వారు కోరారు .

### సాదా సీదాగా

# సర్వసభ్య సమావేశం

**-అభివృద్ధికి సహకరించండి - ఎంపీపీ గంగమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం సదాసీదాగా కొనసాగింది. సభకు ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అధికారులు తమ శాఖల పరిధిలో పనితీరును గత సర్వసభ్య సమావేశంలో మిగిలిపోయిన విషయాలపై మాట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ ఎడాది జూన్ నెల వరకు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు బిల్లులు అందాయన్నారు. తహశీల్దార్ అంజనాదేవి మాట్లాడుతూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సందర్భంగా సోమందేపల్లి ఒకటవ ఎంపిటిసి పూజారి ఈశ్వరయ్య గ్రామంలో హిందూ స్మశాన వాటికకు వెళ్ళడానికి దారి లేదని దారి చూపాలని కోరారు. అదేవిధంగా పలు గ్రామాల్లో రైతులు వన్ బీలు అందకుండా ఇబ్బందులు గురవుతున్నారని తక్షణమే వారికి వన్ బీలు అందేలా చూడాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ స్మశాన వాటికకు దారితోపాటు, సకాలంలో రైతులకు వన్ బి అందేలా చూస్తామన్నారు. అదేవిధంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ మండల కేంద్రంలో 1400 ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా శ్రీకారం చుట్టామని, ప్రస్తుతం 750 దాకా ఇల్లు పూర్తయ్యాయని, మరికొన్ని వివిధ స్టేజ్ రూపాల్లో ఉన్నాయన్నారు. మహిళా సంఘాల సభ్యులకు విరివిగా రుణాలు మంజూరు చేసే విధంగా బ్యాంకర్లను ఆదేశించాలన్నారు. వర్షాకార పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య సిబ్బంది తరచూ గ్రామాలను కాలనీలను సందర్శించి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా వివరిస్తూ పరిస్థితులు కనుగుణంగా ఎప్పటికప్పుడు మెరుగైన వైద్యం వారికి అందేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పంచాయతీల అభివృద్ధి కుంటూ పడకుండా అభివృద్ధి బాటలో నడవాలి అన్నారు. పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగభద్ర వరద కాలువ నిర్మించండి

**- అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** తుంగభద్ర వరద కాలవ నిర్మించి రాయలసీమ కరువుని రూపుమాపండి అంటూ జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడునీ సచివాలయంలో ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు ఎలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ తో కలిసిన ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ ఆయనని కోరారు. తరతరాలుగా రాయలసీమ వెనుకబాటు గురవుతుంది ఈ వెనుకబాటని పూర్తిగా రూపుమాపాలంటే తుంగభద్ర డ్యాం నుంచి ఇప్పుడు వస్తున్న హెచ్ ఎల్ సి కెనాల్ కి సమాంతరంగా వరద కాలువ నిర్మిస్తే అనంతపురం, కడప ,చిత్తూర్ వరకు ఈ వరద నీరు ఎక్కడ ఎత్తిపోతల పథకం లేకుండా గ్రావిటీ ద్వారా తరలించవచ్చు అంతేకాకుండా హంద్రీనీవా ద్వారా గాని పి ఎ బి ఆర్ మిడ్ పెన్నా ర్ చాగల్లు జీడిపల్లి రిజర్వాయర్ రిజర్వాయర్ చిత్రావతి రిజర్వాయర్ గొల్లపల్లి రిజర్వాయర్ మారాల రిజర్వాయర్ ద్వారా గాని హెచ్ ఎల్ సి కెనాల్ లింక్అప్ చేసి అంతేకాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కృష్ణదేవరాయల కాలం నాటి పురాతన బుక్కరా యసముద్రం చెరువు ,అనంత పురం చెరువు, కొత్తచెరువు, ధర్మవరం చెరువు ఇవన్నీ కాక ఉమ్మడి అనంతపురం జిల్లాలో వేలాది చెరువులకు నీరు నింపి భూగర్భ జలాలు పెంపొం దడమే కాక పర్యావరణాన్ని కాపాడి వర్షపాతం తక్కువ నమో ద వుతున్న ఉమ్మడి అనంతపురం జిల్లాకు మరియు రాయలసీమ ఎనుకబాటతనం పోవాలన్న హెచ్ ఎల్ సి కెనాల్ కు సమాంతరంగా తుంగభద్ర వరద కాలవ ఆలోచన చేయాల ని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక ప్రకటనలో విన్నవిం చుకోవడం అయినదని ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్ కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ కారణనిర్వాహన కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి జిఎండి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## తెనగల్లు ఫీల్డ్ అసిస్టెంట్ విధుల నుంచి తొలగింపు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెనగల్లు గ్రామపంచాయతీలో జాతీయ గ్రామీణఉపాధి హామీపథకం క్షేత్ర సహాయకుడిగా పనిచేస్తున్న రవిచంద్రరెడ్డిని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ జిల్లాస్థాయి అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ విలేఖర్లకు తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల్లో అక్రమాలకు పాల్పడినట్లు తెనగల్లు గ్రామ ప్రజల ఫిర్యాదు మేరకు అలాగే సామాజిక తనిఖీలు డిఆర్పి వివరాల మేరకు ఆయన తాత్కాలిక విధులు నుండి తొలగిస్తున్నామని 7రోజుల్లోపు ఆయనపై వచ్చిన ఫిర్యాదులకు సంబంధించిన వివరాలు అందించాలన్నారు.

## ఆలస్యంగా వచ్చాడని సస్పెండ్ చేస్తావా?

**-మున్సిపల్ కమిషనర్ తీరుపై సచివాలయ ఉద్యోగులు ఆగ్రహం**

**-మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎందుకు ఆలస్యంగా వచ్చాడని విషయాన్ని ఆలోచించకుండా ఏకంగా సచివాలయ శానిటేషన్ విభాగపు సెక్రటరీ నాగరాజును సస్పెండ్ చేయడం పట్ల సచివాలయ ఉద్యోగుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శానిటేషన్ విభాగపు సెక్రటరీ నాగరాజు విధులకు 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చాడని మున్సిపల్ కమిషనర్ రాంకుమార్ సస్పెండ్ చేశారు. కమిషనర్ తీరునిరసిస్తూ బారీ ఎత్తున సచివాలయ ఉద్యోగులు కమిషనర్ చాంబర్ను ముట్టడించి అనంతరం కార్యాలయం ఎదుట తమ నిరసనను వ్యక్తంచేశారు. నాగరాజును సస్పెండ్ చేయాలనుకుంటే మొదట నోటీసులు ఇచ్చి అనంతరం సస్పెండ్ చేయాల్సి ఉంటుం దని ఉద్యోగులు పేర్కొంటున్నారు. నాగరాజు మార్కెట్లోని కార్యాలయంలో మస్టర్లో సంతకం చేసి తిరిగి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే సచివాలయానికిరావాలంటే కనీసం 15 నిమిషాలు సమయం పడుతుందని అది కూడా ఆలోచిం చకుండా ఏదో వంక పెట్టుకుని ఇలా ఒక ఉద్యోగిని సస్పెండ్ చేయడం తగదని సం ఘం నాయకులు పేర్కొన్నారు. దీనికంతటికి కారణం అసిస్టెంట్ కమిషనర్ అని వారు దుయ్యబట్టారు. వార్డులో పనిచేసే ఉద్యోగులకు కనీస సదుపాయాలు కూడా కల్పించరని ఉన్న సదుపాయాలతోనే క్షణం తీరిక లేకుండా విధులు నిర్వర్తిస్తున్నా వారిని అభినందించాల్సింది పోయి ఇలా సస్పెండ్ చేస్తూ ఉద్యోగుల మనోధైర్యాన్ని కొల్లకొడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు రోజులైన వాహనాలు పంవరని ఎలా చెత్త సేకరణ చేసి పరిశుభ్రతను ఎలా కాపాడుతారంటూ వారు ప్రశ్నిస్తున్నారు. సమస్యలన్నీ ఒక వైపు పెట్టుకుని మరో వైపు కక్ష సాదింపులకు దిగడం సరైన పద్ధతికాదన్నారు. కార్యాలయంలో కొందరు ఉన్నతాధికారులు కక్ష సాదింపుల కోసం ఇలాంటి ఇబ్బందులకు గురికావడం ఏ మాత్రం సహిం చరానిదన్నారు. ఇప్పటికైనా కమిషనర్ మానవత్వంతో ఆలోచించి సస్పెన్సన్ తొలగించాలని ఉద్యోగులు కోరుతున్నారు. సస్పెండ్ను తొలగించే ప్రసక్తే లేదని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ కమిషనర్, ఆసిస్టెంట్ కమిషనర్ తీరు పట్ల మ ఎన్సిపల్ కార్యాలయ సిబ్బంది నివ్వెరపోయేపరిస్థితి నెలకొంది.

### క్రికెట్ టోర్నీ విజేత

## మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలజట్టు



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్డీటీ క్రీడామైదానంలో ఆర్డీటీ సంస్థ సహకారం తో నాలుగురోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలలో కొత్తపేటలోని మున్సిపల్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు గెలుపొందినట్టు ఆ పాఠశాల హెచ్ఎం పద్మావతి, పీడీ పద్మబాయ్లు తెలిపారు. స్థానిక ఆర్డీట్ క్రీడామైదానంలో నిర్వహిం చిన క్రికెట్ పోటీల్లో బాలుర ఉన్నతపాఠశాల జట్టు గెలుపొందడంతో శుక్రవారం పాఠశాలలో క్రీడాకారులకు హెచ్ఎం పద్మావతి నగదు బహుమతిని అందజేసిం ది.అదే విధంగా కబడ్డీ పోటీల్లో కూడా ఈ పాఠశాల విద్యార్థులు రన్నర్గా నిలిచారని ఆమె తెలిపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు గోరకాటి పెద్దారెడ్డి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## రేపు ఉచితకంటి వైద్యశిబిరం

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోనిప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాలలో ఈనెల 28న ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిం చనున్నట్టు క్లబ్ అధ్యక్షకార్యదర్శులు వేణుగోపాలచార్యులు, రమేశ్బాబు, కోశాధికారి నాగేంద్రలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వైద్యశిబిర ప్రారంబోత్సవానికి ముఖ్యఅతిదులుగా ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల హెచ్ఎం శైలజ, విశిష్ట ఆతిథిగా సీనియర్ జర్నలిస్టు మార్కెండేయులు హాజరవుతున్నారన్నారు. ఆదివారం ఉదయం 9గంటలలోపు కంటి చూపు మందగించిన రోగులు పాల్గొనాలన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించండి..

**-ఎంఈఓ శ్రీనివాసులు**





**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రామగిరి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను అలాగే గంగంపల్లి సమీపంలో ఉన్న యూపీ స్కూల్ ను కూడా తనిఖీ చేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను పీఎం శ్రీ కి సంబంధించిన వివరాల కోసం తనిఖీ నిమిత్తం సందర్శించడమైనదని విద్యాశాఖ అధికారి తెలిపారు. పాఠశాలలో ఉన్న సైన్స్ ల్యాబ్ లను కంప్యూటర్ ల్యాబ్ లను డిజిటల్ సంబంధించిన పరికరాలను పాఠశాల లైబ్రరీను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలాగే ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం గూర్చి ఆరా తీశారు. అలాగే తరగతి గదిలో ఉపాధ్యాయుల విద్యా బోధనను విద్య పరికరాలను ఉపయోగించి విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించండి అని సూచించారు. పాఠశాలలో ఉన్న పాఠశాల కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. శిక్ష సప్త 5వ రోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలను వీక్షించారు. పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను గూర్చి పాఠశాల ఇంచార్జ్ ప్రమీల, ఏటిపి సుస్మిత ఉపాధ్యాయులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## సర్వసభ్య సమావేశం సజావుగా జరిగేనా?



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 24న జరగాల్సి ఉండగా కోరం సభ్యులు లేక సభ వాయిదా పడింది. ఎంపీపీ పురుషోత్తం రెడ్డి ఎన్నికల ముందు అదే పార్టీకి చెందిన కొంతమంది నాయకులపై, కార్యకర్తలపై ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యాలకు పాల్పడ్డారని దీనికి సమాధానం చెప్పి మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ హాజరుకావాలని జడ్పిటిసి అనూషతో పాటు కొంతమంది ఎంపీటీసీలు సర్పంచ్లు డిమాండ్ చేశారు. అధికారులు ఒక గంట సేపు వేచి చూసినప్పటికీ ఎంపీపీ తో పాటు కొంతమంది ఎంపీటీసీలు సర్వసభ్య సమావేశానికి గైర్హాజ అయ్యారు. దీంతో కోరం సభ్యులు లేకపోవడంతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ నెల 27వ తేదీన మండల సర్వేసభ్య సమావేశం జరుపుతామని పత్రికా సమావేశం నిర్వహించి చెప్పారు, ఎంపీపీ పురుషోత్తం రెడ్డితో పాటు కొంతమంది ఎంపీటీసీలు జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి వెళ్లి జిల్లా ఎస్పీ కి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లారు. ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ ఎస్పీ విష్ణు ను కలసి తమకు భద్రత కల్పించాలని కోరారు. నేడు జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశానికి పోలీస్ పికెటింగ్ ఏర్పాటుచేసి మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగేలా చూడాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. నేడు మండల సర్వసభ్య సమావేశం పోలీసుల వలయంలో సజావుగా జరుగుతుందా లేదా అనేది మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కార్గిల్ దివస్ కార్యక్రమం




కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఆర్ట్స్ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రిన్సిపల్ స్మిత అధ్యక్షతన కార్గిల్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత వీర జవాన్ల త్యాగాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థి దశలోనే దేశభక్తి అలవర్చుకోవాలని దేశ రక్షణకు సిద్ధపడా లంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఎన్సిసి విద్యార్థులు క్రమశిక్షణను కొనియాడారు. అంతర్గత నాణ్యత భరోసా విభాగాధిపతి డాక్టర్ హైదరవల్లి మాట్లాడుతూ దేశరక్షణలో యువత పాత్ర గణనీయమని తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్సిసి విభాగాధిపతి చెన్నారెడ్డి ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి..

### – 14 మంది అరెస్ట్.. రూ. 72,300 నగదు సీజ్...

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరాముడు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని అరవకూరు గ్రామ సమీప పొలాల్లో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడుల్లో అరవకూరు, కూడేరు, సిండికేట్ నగర్, అనంతపురం, కరుట్లపల్లి, సింగంపల్లి గ్రామాలకు చెందిన 14 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 72,300 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శివరాముడు తెలిపారు.

## వలిస్వామి ఆశ్రమంలో శాకంబరి అలంకరణలో కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్.ఎల్.సి కెనాల్ వద్దనున్న అక్కోట్ వలిస్వామి ఆశ్రమంలో శుక్రవారం కొల్హాపూర్ మహాలక్ష్మి భక్తులకు శాఖాంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. భక్తులు బండారి లీల శ్రీ, బండారి జగదీష్, కూరగాయల కలపలత, కూరగాయల సతీష్ లు అమ్మవారికి శాఖంబరి అలంకరణ చేయించినందుకు ఆలయ నిర్వహణ కార్యదర్శి విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## కార్గిల్ విజయ్ దివస్ అమరులకు నివాళి

తనకల్లు, మేజర్ న్యూస్ :కార్గిల్ విజయ దివాస్ సందర్భంగా శుక్రవారం భగత్ సింగ్ టీం తన కల్లు వారి ఆధ్వర్యంలో శుక్రవారం అమరవీ రులకు ఘన నివాళుల ర్పించారు. అనంతరం కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ, బస్టాండ్ కూడలిలో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ టీం సభ్యులు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో ఆమరుల త్యాగాలకు గుర్తుగా విజయ దివాస్ యొక్క ప్రత్యేకతను వివరించారు. 1999 మే 5న కార్గిల్ లోకి చొరబడిన పాక్ సైన్యంతో దాదాపు మూడు నెలల పాటు భారత ప్రభుత్వం రెండు లక్షల మంది సైనికులతో యుద్ధం కొనసాగి జూలై 26న పాకిస్తాన్ ఆర్మీ దళాలను వారి ఆక్ర మిత స్థానాల నుండి తరిమేయడం జరిగిం దన్నారు. యుద్ధంలో భారత సాయుధ బలగాలకు చెందిన 527 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు వీరి త్యాగ ఫలితమే కార్గిల్ విజయ్ దివస్ గా జరుపుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ టీం సభ్యులు వెంకటేష్, యుగేంద్ర, ఇనాయత్, కళాశాల ప్రిన్సిపాల్ చెన్నకేశవ ప్రసాద్, ఎన్ సి సి ప్రోగ్రాం ఇన్చార్జ్ వెంకటరమణ రెడ్డి, జయచంద్ర, మధుసూదన్, హారతి, భయ్యా రెడ్డి, ఉపాధ్యాయులు హరి ప్రసాద్ రెడ్డి, సురేష్, ముబారక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ

ఓబులదేవరచెరువు మేజర్ న్యూస్ : మండలంలోవైద్య ఆరోగ్య శాఖ తనిఖీ బృందం శుక్రవారం ఆర్. ఏం. పీ. ల ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. తగిన అర్హత కలిగి ప్రభుత్వ నియమ, నిబంధనలను అను సరిస్తూ ప్రజలకు చికిత్స సేవలను అందించాలని డాక్టర్ జోత్స్న, డాక్టర్ సునీల్ సూచించారు. చికిత్స కేంద్రాలను, వారి సర్టిఫికెట్లను పరిశీలిం చి నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు తెలపడం జరుగుతుందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బృందం సభ్యులు డాక్టర్ సునీల్, డాక్టర్ జోష్ణ, డాక్టర్ కమల్ రోహిత్ ఆరోగ్య విస్తరణాధికారి నాగేష్, ఆరోగ్య విద్య బోధకు రాలు సుశీలమ్మ, స్థానిక ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ పంట పొలాలను పరిశీలించిన డిపిఎం

మడకశిర, మేజర్ న్యూస్బీ మండల పరిధిలోని అమిదాల గొంది గ్రామంలో లీలావతి, ఓంకరమ్మ అనే రైతు ల ప్రకృతి వ్యవసాయ పంటలను శుక్రవారము డీపీఎమ్ లక్ష్మానాయక్ పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ , తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తే అధిక దిగుబడి తో పాటు ,అధిక లాభాలు,మంచి ఆరోగ్యం పొందవచ్చు అని,రైతులు తమ పొలం లో విత్తనాలను పెట్టే ముందు విత్తన శుద్ధి చేసి ,పెట్టడం ద్వారా విత్తనం చెడిపోకుండా ఉంటుందనీ ఆయన తెలిపారు., అదే విధంగా పంట ప్రారంభ దశ నుండే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అయినా ఘన జీవామృతం,ద్రవ జీవామృతం ,నీమాస్త్రం వంటి పద్ధతులను పాటించడం ద్వారా పంట భాగా దిగుబడి వస్తుందనీ, అధిక ఆదాయం కూడా పొందవచ్చు అని, భావి భవిష్యత్ తరాల ఆరోగ్యం కాపాడే శక్తి ఈ ప్రకృతి వ్యవసాయానికి మాత్రమే ఉందని ఆయన తెలిపారు .అదే విధంగా బీడు భూముల్లో పంటలు ఏ విధంగా పండించాలి అని , రైతులకు తక్కువ భూమిలోనే ఎక్కువ ఆదాయం



వచ్చే పంటల గురించి రైతులకు వివరించారు.,ప్రధాన పంటలో ఐదు నుండి పది రకాల అంతర పంటలను వేయడం ద్వారా రైతు రెట్టింపు ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించారు.అనంతరం ప్రకృతి వ్యవసాయ మండల అధికారి రమేష్, యూనిట్ ఇంచార్జీ మంజునాథ్ ఆయనకు పూల మాల వేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మడకశిర రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తున్న రమేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో లక్ష్మా నాయక్, రమేష్, మంజునాథ్, భార్గవ్, సాయి,రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి : సిడిపిఓ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** బాలింతలు, గర్భవ తులు, చిన్నారుల కు సకాలంలో పౌష్టికా హారం, విద్య వైద్య సేవలు అందించే అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని బత్తలపల్లి ప్రాజెక్టు సిడిపిఓ సరస్వతీ పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మర్తాడు గ్రామ అంగ న్వాడి కేంద్రాన్ని సిడిపిఓ ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ స్థానిక అంగన్వాడీ కేంద్ర పనితీరుపైన, పౌష్టి కాహార పంపిణీ పైన ఫుడ్ కమీషనర్ కు అందిన ఫిర్యాదు మేరకు పిడి ఆదేశా నుసారం కేంద్రాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. వచ్చిన ఫిర్యాదు పై స్థానిక సర్పంచ్ శివారెడ్డి, గ్రామ పెద్ద సుధాకర్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి కేంద్ర నిర్వహణపై, గ్రామస్తులు, లబ్ధిదా రుల నుండి వివరాలు సేకరించడం జరిగింద న్నారు. అంగన్వాడి కేంద్రం పని తీరుపై వారు ఎటువంటి ఫిర్యాదు చేయలేద న్నారు. లబ్ధిదారుల కు అందించాల్సిన సేవలు, పౌష్టికాహార పంపిణీ పై వివరాలు సేకరించడం జరిగింద న్నారు. అంగన్వాడి నిర్వహణలో ఎప్పటి కప్పుడు అంగన్వాడి కేంద్రానికి సంబంధిం చిన రికార్డులను పరిశీలించామని వాటిలో ఎప్పటికప్పు డు నమోదు చేయాల్సిన వివరాలు నమోదు చేయకపోవ డానికి గుర్తించి విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించడం



జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే బాల సంజీవిని బాలామృతం సక్రమం గా అందించాలని తెలిపామన్నారు. కేంద్రంపై వచ్చిన ఫిర్యాదు మేరకు తాము చేపట్టిన దర్యాప్తులో ఎటువంటి అవకతవ కలు జరగలేదని గుర్తించామని, ఈ మేరకు నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహించే వారు నిర్దేశిత సమ యంలో అందుబాటు లో ఉండాలన్నారు. పౌష్టికాహారాన్ని లబ్ధిదా రులకు సకాలంలో అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్తాడు సర్పంచ్ శివారెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత

హిందూపురం మేజర్ న్యూస్:– శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సౌజన్యంతో భవిత పాఠశాల నందు ఈ సంవత్సరం పదవ తరగతిలో ఉత్తీర్ణులైన దివ్యంగ విద్యార్థులకు ప్రతిపా పురష్కారం అందించారు. భవిత పాఠశాల నందు ఎం ఈ ఓ గంగప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈవో మీనాక్షి ,మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, డివైఈవో రంగస్వామి, ఐ ఈ డి కోఆర్డినేటర్ ఆనందబాబు, ఎంఈఓ 2 ప్రసన్నలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ డి ఈ రమేష్ కుమార్, మంగేశ్ , హెచ్ఎంలు సామ్రాజ్యం, రమాదేవి తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగవైకల్యం ఎవరికి శాపం కాదని ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తే వారు అన్ని రంగాల్లో ముందుకు దుసుకెళ్తారని పేర్కొన్నారు. అంగవైకల్యం కలిగిన అనేకమంది పట్టుదల ఆత్మవిశ్వాసంతో రాణించి ఉన్నత శిఖరాల అదిరోహించడం ఎన్నో ఉదాహరణలు పేర్కొన్నారు.విద్యార్థులు పట్ల శ్రద్ధ చూపించి వారిని పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణు కావడానికి కృషిచేసిన భవిత పాఠశాల ఆర్ పి లు లలిత, నందిని ,గంగరత్నమ్మ లని కొనియాడారు వారిని అభినందించారు. అనంతరం చిన్నారులకు శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ తరపున చిన్నారులకు పదివేల రూపాయలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ మహేందర్రెడ్డి, భవిత పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## అజ్మీర్ దర్గాలో బాలయ్య కోసం ప్రత్యేక ప్రార్థనలు

హిందూపురం మేజర్ న్యూస్:– ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో హిందూపురం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవసారి పోటీ చేసిన నందమూరి బాలకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలపొందాలని హిందూపురం పట్టణానికి చెందిన మైనార్టీ సోదరులు రాజస్థాన్లోని అజ్మీర్లోని హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా కు మొక్కుబడి చేసుకున్నారు. అనుకున్న విధంగా నందమూరి బాలకృష్ణ ముచ్చటగా మూడోసారి హిందూపురం శాసనసభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. దీంతో మొక్కుబడి తీర్చుకునేందుకు హిందూపురం కు చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు డైమండ్ బాబా, స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అంజాద్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఖాన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీన్, అన్వర్ ఖాన్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. గురువారం రాజస్థాన్ కి బయలుదేరి వెళ్లి దర్ అజ్మీర్లోని హజ్రత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయురారోగ్యాలతో జీవించే హిందూపురం నియోజకవర్గం ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు.



# పోలీస్ శాఖలో అందరూ జవాబుదారీగా పనిచేయాలి

## – జిల్లా ఎస్పీ రత్న

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పోలీస్ శాఖలో అందరూ జవాబుదారీగా పనిచేయాలని సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఏఆర్ సాయుధ బలగాలు, హెూం గార్డులు నిర్వహించిన పరేడ్ ను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి రత్న మాట్లాడుతూ అందరికీ ఆదర్శంగా ఉంటూ పోలీసులు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.ఏఆర్ హెూంగార్డ్ ప్లాటున్ లతో గౌరవ వందనం స్వీకరించారు. అందరూ జవాబుదారీగా ఉండాలని ప్రజలు మన వైపే చూస్తుంటారనీ, నైతిక విలువలు, క్రమశిక్షణను ప్రజలు మన నుంచి ఎక్కువగా ఆశిస్తారన్నారు. మిగతా ఉద్యోగుల కంటే



పోలీసులు మరింత బాధ్యతగా క్రమశిక్షణతో వెలగాలన్నారు. ప్రజా దర్బారు ద్వారా మీ సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నేరుగా చెప్పలేని వారికి ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో తమ సమస్యలను విన్నవించుకోవచ్చు అన్నారు. ఏఆర్ పోలీసులు సమిష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. అందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఆరోగ్యంతో పాటు మానసికంగా దృఢంగా ఉంటేనే విధుల్లో సమర్థవంతంగా పని పనిచేయవచ్చు అన్నారు. అనంతరం ఏఆర్, హెూంగార్డులతో ప్రజా దర్బార్ నిర్వహించి వారితో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమున్నా వాటిని తన దృష్టికి తెస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తాననీ ఎస్పీ తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న త్యాగరాజు నాయుడు, రామకృష్ణ , లక్ష్మీపతి లను ఎస్పీ శాలువాలు పూలమాలలతో సత్కరించారు.

## ఫినొలెక్స్ కేబుల్ బాక్సుల సరఫరా మాటున

# గోవా మద్యం అక్రమ రవాణా గుట్టురట్టు

- జిల్లా సెబ్ విభాగంకు చెందిన డిటిఎఫ్, ఇంటెలిజెన్స్ , రాయదుర్గం సెబ్ టీంల దాడులు
- ఇద్దరి అరెస్టు... మరో ఇద్దరు అరెస్టు కావాల్సి ఉంది... వీరి కోసం కొనసాగుతోన్న గాలింపు చర్యలు
- రూ. 4.52 లక్షల విలువ చేసే గోవా మద్యం , 7496 కిలోల ఫినోలెక్స్ కేబుల్ బాక్సులు, ఐషర్ వాహనం స్వాధీనం
- సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణతో కలిసి రాయదుర్గం సెబ్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ . కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో డిటిఎఫ్ సి.ఐ వి.వెంకటలక్ష్మి, ఇంటెలిజెన్స్ సి.ఐ కృష్ణ, రాయదుర్గం సెబ్ సి.ఐ మురళి మోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది బృందంగా వెళ్లి నిన్న అర్ధరాత్రి రాయదుర్గం మండలం ఉడేగోళం వద్ద హైవేపై వాహన తనిఖీలు నిర్వహించారు. ఐషర్ వాహనంలో గోవా నుండీ ఫినోలెక్స్ కేబుల్ బాక్సులను ఉంచి మధ్యలో 147 బాక్సుల గోవా మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ అక్రమ మద్యంను జిల్లాలోని యల్లనూరు మండలం కూచివారిపల్లికి తరలించి అక్కడ అధిక ధరలకు విక్రయించేందుకు సిద్ధమైనట్లు విచారణలో తేలింది. గోవా నుండీ తెలంగాణలోని నాచారంకు ఫినోలెక్స్ కేబుల్ బాక్సులు తీసికెళ్లాల్సి ఉండగా ... అక్రమంగా గోవా మద్యమును ఫినోలెక్స్ కేబుల్ బాక్సుల మధ్యలో ఉంచి అక్రమంగా జిల్లాలోకి తరలించసాగారు. కానీ జిల్లా ఎస్పీ కి పక్కా రాబడిన సమాచారంతో జిల్లా సెబ్ అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో



డిటిఎఫ్, ఇంటెలిజెన్స్ టీంలు , రాయదుర్గం సెబ్ స్టేషన్ సి.ఐ లు ఈ అక్రమ రవాణా గుట్టు రట్టు చేశారు. అరెస్టయిన వారు ఇద్దరూ డ్రైవర్లే. పరారీలో ఉన్న మిగితా ఇద్దరు ఫైనాన్స్, ట్రాన్సుపోర్ట్ వెహికల్స్ నిర్వహిస్తున్నారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలిస్తున్నారు. గోవా మద్యం అక్రమ రవాణాను చాకచక్యముగా పట్టుకున్న డిటిఎఫ్ సి.ఐ వి.వెంకట లక్ష్మి, ఇంటెలిజెన్స్ సి.ఐ కృష్ణ , రాయదుర్గం సెబ్ సి.ఐ మురళి మోహన్ ,సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, అభినందించారు.

# ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చడమే ఆర్టీసీ లక్ష్యం : డిపిటిఓ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చడమే లక్ష్యంగా ఆర్టిసి సిబ్బంది పనిచేయాలని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి మధుసూదన్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం తన కార్యాలయంలో జిల్లాలోని డిపో మేనేజర్లు, ట్రాఫిక్, గ్యారేజీ, అకౌంట్స్ డిపార్ట్మెంట్, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ ఆదాయాన్ని పెంపొందించే దిశగా చర్యలు తీసుకొని రాష్ట్రంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా కండక్టర్లకు డ్రైవర్లకు గ్యారేజీ సిబ్బందికి అవగాహన శిక్షణ కార్యక్రమంలో చేపట్టాలన్నారు. అంతేగాక దూర ప్రాంత సర్వీసులతో వెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్సులను శుభ్రంగా ఉండే విధంగా కండిషన్లో బస్సులు ఉండాలని ప్రయాణికుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా బస్సులలో కె ఎం పి ఎల్ పెంచే విధంగా



ప్రయాణికులు సురక్షితంగా తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక టూరు ప్యాకేజీ ఏర్పాటు చేసి బస్సులను నడపాలన్నారు. అయోధ్య, అరుణాచలం, శ్రీరంగపట్నం, రామేశ్వరం తోపాటు పాలపాటి దీన్నే, మురడి, నేమకల్లు, కసాపురం, తదితర పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి బస్సులను నడపాలన్నారు. ఈ ప్రత్యేక బస్సులకు ప్రయాణికులు ముందస్తుగా టికెట్ పొందడానికి సమీప బస్ స్టేషన్ నందు గల కౌంటర్లలో లేదా ఏజెంట్ల వద్ద గాని టికెట్లు పొందవచ్చు అన్నారు. ఆ దిశగా జిల్లాలోని డిపో మేనేజర్లు సిబ్బంది సమన్వయంతో బస్సులు నడపడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డిపో మేనేజర్లు, గ్యారేజీ, మరియు సూపర్వైజర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర రూరల్, అమరాపురం, అగళి,
గుడిబండ



# యూనివర్శిటీల్లో రాజకీయాలు ఉండకూడదు

- విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యాలు ఉండాలి
- ఎస్కేయూ రిజిస్ట్రార్‌కి ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- ఎమ్మెల్యేని కలిసిన రిజిస్ట్రార్ రమేష్ బాబు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** యూనివర్శిటీల్లో రాజకీయాలకు చోటు లేదని.. ఏదైనా సరే నిబంధనల ప్రకారం జరగాల్సిందేనని ఎస్కేయూనివర్శిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబుకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్ గా నియమితులైన రమేష్ బాబు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. నూతన రిజిస్ట్రార్ కి సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనివర్శిటీలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కూడా ఉండేలా చూడాలని సూచించారు. యునివర్శిటీల్లో ఆ పార్టీ ఈ పార్టీ అనేవి ఉండకూడదని.. అసలు రాజకీయాలకే అక్కడ చోటు లేదన్నారు. అందరూ కష్టపడి యూనివర్శిటీకి మంచి పేరు తీసుకురావాలన్నారు.

# సిఎస్ఆర్ ఇనిషియేటివ్‌లను ప్రకటించిన కియా ఇండియా

**-"ఐ కేర్ ఆన్ వీల్స్" పరిచయం: ప్రభాత్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటీతో కలిసి గ్రామీణ సంఘాలకు మొబైల్ విజన్ కేర్**

**-కియా ఇండియా హెవీ మోటర్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమంలో 112మంది అభ్యర్థులకు మద్దతు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** కియా ఇండియా శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుకొండ మరియు కొత్తచెరువు మండలాల్లోని గ్రామాలలో విస్తృతమైన స్థానిక కమ్యూనిటీ కార్యక్రమాలను ఆన్-గ్రౌండ్- ప్రారంభించింది. కియా యొక్క విలువ "కేర్ ఫర్ పీపుల్" తో సమలేఖనం చేయబడింది. చిన్న చర్యలు గణనీయమైన మార్పుకు దారితీస్తాయని గుర్తించి, కియా ఇండియా వివిధ సిఎస్ఆర్ కార్యక్రమాలను ప్రారంభిస్తోంది. ఇందులో చక్రాలపై కంటి సంరక్షణ, సోలార్ స్ట్రీట్ ఇన్స్టాలేషన్ మరియు పాఠశాల సౌకర్యాల అప్ గ్రేడేషన్ ఉన్నాయి. ఈ సిఎస్ఆర్ ఇనిషియేటివ్ ప్రారంభోత్సవ వేడుక 26 జూలై 2024న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగింది. కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మిస్టర్ కబ్జాంగ్ లీతో పాటు ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, మంజునాథ నేత్రాలయ మరియు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రభాత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీతో కలిసి "ఐ కేర్ ఆన్ వీల్స్" అనే మొబైల్ ఇనిషియేటివ్, పెనుకొండ మరియు కొత్తచెరువు మండలాల్లోని గ్రామాలలోని 3000+ గ్రామీణ నివాసితుల జీవితాలపై ప్రభావం చూపాలని లక్ష్యంగా పెట్టుకుంది. అధిక-




నాణ్యత నేత్ర సంరక్షణ సేవలను అందించడానికి కట్టుబడి, మొబైల్ యూనిట్ అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులు మరియు సహాయకులను కలిగి ఉంటుంది మరియు సమగ్ర దృష్టి పరీక్షలు, వివరణాత్మక విజన్ కేర్, మందులు, అద్దాలు మరియు కంటిశుక్లం శస్త్రచికిత్సల ఖర్చును అందిస్తుంది. కియా ఇండియా తన రెండవ సిఎస్ఆర్ ఇనిషియేటివ్ల ఎన్జిఓ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్లో కలిసి ప్రకటించింది. ఇది గ్రామీణ వర్గాల మౌలిక సదుపాయాలను మరియు స్థిరత్వాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉంది. పెనుకొండ మండలంలో ఏడు గ్రామాల (పెనుకొండ టౌన్తో సహా) అంతటా 250 సౌరశక్తితో నడిచే వీధిలైట్లను ఈ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తుంది. ఈ సందర్భంగా కబ్జాంగ్ లీ మాట్లాడుతూ, "అనంతపురం మరియు శ్రీ సత్య జిల్లాలలో మా విస్తృతమైన సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా, కియా ఇండియా మా కెర్ ఫర్ పిపుల్ మరియు ఎంపవర్ పిపూల్ టు యాక్ట్ కింద స్థానిక సమాజానికి దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది వివిధ సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా కమ్యూనిటీ అభివృద్ధిని ప్రోత్సహించడానికి కియా అంకితం చేయబడింది. నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగాల కల్పన, కిండర్ గార్టెన్ పాఠశాలలను నిర్మించడం, ఎలివేటెడ్ వాటర్ ట్యాంక్లతో సహా నీటి సంరక్షణ, పండ్ల చెట్ల పెంపకం ద్వారా రైతులను బలోపేతం చేయడం మరియు ప్రత్యేక ఆసుపత్రులకు మద్దతు ఇవ్వడంపై కీలక ప్రాజెక్టులు దృష్టి సారించాయి.

# తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్రకార్యదర్శి జన్మదినం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా.బిఎస్. కృష్ణారెడ్డి జన్మదిన పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గుమ్మనూరు వెంకటేశులు, వాల్మీకి సాధికారత కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి మస్తానప్ప, మాజీ ఎంపీపీ రాయల్ రామయ్య, పాత కొత్తచెరువు, కౌన్సిలర్ ఉదడాలప్రభాకర్, గుమ్మనూరు నాగార్జున,ఎస్సీ సెల్ నాయకులు ఓ చంద్రయ్య, మహదేవ్, మల్లేష్, కోడి శీన, న్యాయవాది జయరాం,సప్లయర్ హనుమంతు,పజులు, 23 వ ఇంచార్జ్ కె.వి సురేష్, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలులక్ష్మీదేవి,కసాపురం గ్రామ యూత్ నాయకులు ధన, బోయసూరి, బోయ కార్తీక, వాసు, తరుణ, ఈశ్వర్, సలీం, పురుషోత్తం, గుర్రాజ, ప్రసాద్, రమేష్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అనురాగ వృద్ధాశ్రమం నందు అన్నదానం :** అనురాగ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు స్వీట్లు అన్నదానం ఏర్పాటు చేయడమనేది. డాక్టర్ బిఎస్ కృష్ణారెడ్డి జన్మదిన పురస్కరించుకొని గుంతకల్లు నియోజకవర్గం



ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు హాజరై ఆయనే స్వయంగా వృద్ధులకు వడ్డించి అన్నదానం కావించారు. గుమ్మనూరు వెంకటేష్, మాజీ ఎంపీపీ రాయల్ రామయ్య, తలారి మస్తానప్ప, కోడిశీనా, కె.వి.వినోద్ కుమార్, న్యాయవాది జయరాం, పాల్గొన్నారు. పట్టణంలో న్యాయవాదుల సమక్షంలో, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు డాక్టర్ బి ఎస్ కృష్ణారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, రజాక్ వలి, వెంకట్ నాయుడు, ఆర్ బడే సాబ్, జయరాం,ధనుంజయ, భాస్కర్ గౌడ్, గురు ప్రసాద్, పత్తికొండ నాగరాజు, ఈ దూర్ వలి,తిమ్మప్ప, పెద్ద తిమ్మారెడ్డి, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించడం... మనందరి బాధ్యత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** దోమల ఉధృతి కారణంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు ప్రభలు తాయని, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రాయపల్లి గ్రామ పంచాయతీలో డ్రై డే, ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సచివాలయ



సిబ్బందితో కలిసి పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పలు కాలనీలో ఇంటింటిని సందర్శించి నీటి నిల్వలున్న ఉన్న డ్రమ్ములను పరిశీలించారు. దోమలు నిల్వలు లేకుండా డ్రమ్ములపై మూతలు బిగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకోవాలని చెప్పారు. దోమల నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించి అక్కడ బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే నీటి ట్యాంకును క్లోరినేషన్ చేయించారు. మురిగినీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా ఉధృతి నియంత్రణకు క్రిమిసంహారిక మందులను పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు నిమ్మల వెంకటేష్, ఏఎన్ఎం సలీమా, సచివాలయ సిబ్బంది హనుమంత రెడ్డి, ఉష, పక్రుణ్ణి తదితరులు పాల్గొన్నారు.

# కుర్లపల్లిలో ఘనంగా జలధి మహోత్సవం

**ధర్మవరం మేజర్ న్యూస్:** కనగానపల్లి మండలపరిధిలోని కుర్లపల్లి లో గ్రామంలో మొహర్రం ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పీర్లు జలధికి తరలివెళ్లాయి. పెద్దకాశీంస్వామి, చిన్నకాశీం స్వామి, మౌలాలిస్వామి, కుళ్లాలు స్వామి పీర్లకు ముల్లాసాబ్ ప్రత్యేకప్రార్ధనలు చేశారు. గ్రామస్తులు పెద్దఎత్తున చక్కెరచదివింపులు, బెల్లం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఉదయం పీర్లు బేటీ తీసుకున్నాయి. అనంతరం సాయంత్రం గుండం పూడ్చివేసి పీర్లను ఊరేగింపుగా జలధికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామస్తులు. బంధువులతో రాకతో పీర్లమకాన్ ప్రాంగణం కిటకిటలాడింది. యువకులు, మహిళలు, వృద్ధులు సైతం నాయిబ్రహ్మణుల మేళాతాళాలునడుమ, తప్పెట్ల సందడితో ఉత్సాహంగా గుండంచుట్టూ అలావ్ తొక్కుతూ సందడిచేశారు. కులమతాలకు అతీతంగా ఎంతో సంబరంగా గ్రామస్తులంతా ఏకమై పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుండే కృషి పట్టుదల అవసరం



**- ఎంఈఓ భవాని శంకర్**

**కనేకల్లు మేజర్ న్యూస్ :** విద్యార్థి దశనుండే కృషి పట్టుదల దీక్ష ఉంటే ఏదైనా సాధించవచ్చునని మండల విద్యాధికారి భవాని శంకర్ అన్నారు. సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఫిర్దోష్ అనే విద్యార్థిని తక్కువ ఖర్చుతో వరి పొలాలలో కలుపుతీత యంత్రాన్ని స్వయంగా తయారు చేసి అది పనిచేసే విధానాన్ని ఉపాధ్యాయులకు మరియు మండల విద్యాశాఖ అధికారులకు మరియు విద్యార్థినిలందరికీ దాని పనితనాన్ని క్లుప్తంగా వివరించారు. ఇలాంటి విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా ఎన్నో పరికరాలను మరియు ఆ విద్యార్థులలోని నైపుణ్యతను వెలుకి తీస్తే రాష్ట్రానికి దేశానికి మంచి పేరు సంపాదిస్తారు అన్నారు. పాఠశాలలలో శిక్షా సప్తహు రోజు వారి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నేడు 27వ తేదీ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు 28వ తేదీన సామాజిక భాగస్వామ్య దినోత్సవం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మల్లికార్జున రావు, ఎంఈఓ భవాని శంకర్, ఉపాధ్యాయుని సిబ్బంది మరియు సిఆర్ఎంటి రాజేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయండి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని 700సర్వే నెంబర్లులో గుడిసెలు వేసుకున్న పేద వారికి హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయండి అంటూ తహశీల్దార్‌కు సిపిఐ అనుబంధ సంస్థ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ గత సంవత్సరం కాలముగా 700సర్వే నెంబర్లులో దాదాపు 150 కుటుంబాలు సిమెంట్ ఇటుకలతో ఇండ్లు నిర్మించుకొని పైకప్పు సిమెంట్ రేకులు వేసుకుని అక్కడే జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజలకు ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా సోమందపల్లి ఎమ్మార్వో అంజనా దేవి డిటి శంకర సోమందపల్లి ఎస్ఐ విజయ్ కుమార్ వారి సిబ్బంది తెల్లవారుజామున మూడు గంటల సమయంలో నాలుగు జెసిపిలు 20ట్రాక్టర్లుతో అక్కడికి వచ్చి నిర్ధాక్షణంగా పేదలు కట్టుకున్న ఇళ్లను కూల్చివేసి అక్కడ ఉన్న ఇటుకలు పైకప్పు రేకులు ఇళ్లల్లో ఉన్న సామాన్లు దౌర్జన్యంగా తీసుకొని వెళ్లారు అవి ఎవరికన్నా అమ్ముకున్నారా ఆ తొలగించినటువంటి వస్తువులు ఎక్కడ ఉన్నాయి అనే విషయం కూడా అధికారులు చెప్పడం లేదు పేదల గుడిసెలకు సంబంధించి హైకోర్టులో ఉన్నది అని చెప్పినా కూడా దౌర్జన్యంగా తొలగించారు. ఇప్పటికైనా గుడిసెలు తొలగించిన 700 సర్వే నెంబర్ లోనే ప్రతి కుటుంబానికి రెండు సెంట్లు స్థలము ఇచ్చి హౌసింగ్ సాంక్షన్ చేపించి పక్క ఇల్లు కట్టించి ఇవ్వవలసిందిగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు నష్టపరిహారం కట్టించి ఇవ్వాలని హైకోర్టు పిటిషన్ నెంబర్ డబ్ల్యుపిఎన్ఓ ఆఫ్ 20224 ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ పోరాట ఇళ్ల స్థలాల సాధన కమిటీ మండల అధ్యక్షురాలు నూర్జహాన్, ఉపాధ్యక్షురాలు భారతి, చౌడమ్మ, సునీత, ఓబులేసు, ఆంజనేయులు, అంజనమ్మ తదితరులు ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మాదిగల చిరకాల ఆకాంక్ష అయినా ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టసభల్లో కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రవేశపెట్టాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఎన్జీవో హోం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం 30 ఏళ్లుగా కొనసాగుతున్న ఎన్ని ప్రభుత్వాలు మారినా వర్గీకరణను మాత్రం అమలు చేయలేకపోతున్నా యని విమర్శించారు. వర్గీకరణ లక్ష్యంగా ఏపీ ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని, అందులో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు పోరిపోగు వెంకటేశ్వరావు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కన్వీనర్ గా నక్క ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా వికలాంగుల అధ్యక్షునిగా నరసింహుడు ను ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పిలుపుమేరకు మాదిగలు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారికి కృతజ్ఞత యాత్ర హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు కొనసాగుతుందని, ప్రజా సంఘాలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ నాయకులు హెచ్ ఎస్ ముత్యాలు, జిల్లా నాయకులు మల్లేష్ ,నాగరాజు రామంజి, ఆదెప్ప, రామ్మూర్తి, సరస్వతి, మంగమ్మ, సత్యమ్మ, నరేష్, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ మంద ఆదిశేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా కన్వీనర్‌గా నక్క ఆంజనేయులు..

**– ఉమ్మడి జిల్లా వికలాంగుల అధ్యక్షుడిగా నరసింహుడు ఏకగ్రీవ ఎన్నిక...**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఎన్జీవో కార్యాల యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు మాట్లాడుతూ... రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా కన్వీనర్ గా నక్క ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా వికలాంగుల అధ్యక్షునిగా నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పై నోరు మెదిపిన పాపానే పోలేదని, కూటమి ప్రభుత్వమైన మాదిగల చిరకాల వాంఛను నెరవేర్చాలని కోరారు. త్వరలోనే ఎమ్మెల్యేలుగా గెలుపొందిన వారికి కృతజ్ఞత యాత్ర హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు కొనసాగుతుందని ప్రజాసంఘాలు మద్దతు తెలిపి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాయలసీమ నాయకులు హెచ్ ఎస్ ముత్యాలు, జిల్లా నాయకులు మల్లేష్, నాగరాజు, రామాంజి, ఆదెప్ప, రామ్మూర్తి, సరస్వతి, మంగమ్మ, సత్యమ్మ, నరేష్, ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

నల్లమాడ, మేజర్ న్యూస్: పుట్టపర్తికి చెందిన అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్స్' డాక్టర్ బొగ్గు సురేష్ సార థ్యంలో శుక్రవారం ఓ.డి.సి 'మా' మెడి కల్స్ ఫిరోజ్ ఆధ్వర్యం లో నల్లమాడ మండలం లోని పులగం పల్లి నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నల్లమాడ, ఓ.డి చెరువు, మండ లాల నుంచి కంటి సమస్యలు ఉన్న 133 మంది కి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. వీరిలో శస్త్ర చికిత్సలకు అవసరమైన వారికి పుట్టపర్తి లోని సత్య మ్మ గుడి సమీపంలోని అల్ట్రా విజన్ ఐ కేర్ హాస్పిటల్ నందు ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించ నున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుధాకర్, రాజేష్, నందిని, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.




# 'వెన్నెల' లాంటి కథనాలతో 'ధర్మ విజేత'గా నిలవాలి

**– వెన్నెల న్యూస్ టీవీ, 'ధర్మ విజేత' మాసపత్రిక ప్రారంభ సభలో సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్ రాజు**

అనంతపురం మేజర్ న్యూస్: మానవాళిని ధర్మ మార్గంలో నడిపించేందుకు అద్వితీయమైన కృషి చేసిన కలియుగ ప్రత్యక్ష దైవం భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్యసాయి చల్లని దీవెనలతో వెన్నెల న్యూస్ టీవీ, ధర్మ విజేత మాసపత్రికను తన చేతుల మీదుగా ప్రారంభిం పజేయడం ఆనందదాయకమని ది సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్. జే. రత్నాకర్ రాజు అన్నారు. శుక్రవారం ఉదయం పుట్టపర్తి పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి రత్నాకర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరై వెన్నెల న్యూస్ టీవీ, ధర్మ విజేత తెలుగు మాసపత్రికను ప్రారంభించి, వెన్నెల మీడియా హౌస్ కరపత్రాలను ఆవిష్కరించారు. కవి, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్ అధ్యక్షతన స్ఫూర్తిదాయకంగా జరిగిన ఈ కార్యక్రమంలో రత్నాకర్ రాజు మాట్లాడుతూ సామాజిక చైతన్యంతో కూడిన వాస్తవ కథనాలను ప్రసారం చేయాలని, బాధితుల పక్షాన 'ధర్మ విజేత'గా నిలవాలని వెన్నెల మీడియా హౌస్ యాజమాన్యానికి, సిబ్బందికి సూచించారు. ఆధ్యాత్మిక, అభివృద్ధి, నైతిక విలువలతో పాటు సామాజిక ప్రయోజనంతో కూడిన వార్తలను ప్రచురించాలన్నారు. పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి ప్రవచించిన 'ప్రేమించు – సేవించు' అనే మానవీయ సిద్ధాంతంతో మనుషుల్లో గొప్ప పరివర్తన తేగలిగే ప్రత్యేక కథనాలను సమాజానికి అందించాలని రత్నాకర్ రాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవిత విశేషాలతో పాటు, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న అపురూపమైన సేవా కార్యక్రమాలపై 'మానవతా మూర్తి' అనే



శీర్షికన వెన్నెల న్యూస్ టీవీ రూపొందించిన ప్రత్యేక కథనాన్ని ఆయన శుభప్రదంగా ప్రారంభించారు. చక్కటి పాత్రికేయ విలువలతో వెన్నెల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాను నిర్భయంగా, దిగ్విజయంగా ముందుకు నడిపించాలని సూచించారు. ఈ సందర్భంగా వెన్నెల యాజమాన్యాన్ని, సిబ్బందిని ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రత్నాకర్ రాజును వెన్నెల మీడియా హౌస్ ప్రతినిధులు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సత్యసాయి బాబా భక్తుడు, తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, వెన్నెల మీడియా హౌస్ సిబ్బంది డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, సతీష్, రాజేష్, పవన్, షాకీర్, నారాయణస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధరల పట్టికలను ఏర్పాటు చేయని ఫర్టిలైజర్స్ షాపులపై చర్యలు తీసుకోవాలి..

**– విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ధరల పట్టికలు ఏర్పాటు చేయకుండా అధిక ధరలకు రైతులకు కావలసిన వివిధ పంటల విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను విక్రయిస్తున్న జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్స్ షాపులపై చర్యలు తీసుకోవాలని విసీ కే పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందల రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారి బాల నాయక్ కు వీసీకే ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయంపైనే ఎక్కువమంది గ్రామీణ ప్రజలు ఆధారపడ్డారన్నారు. వరుస కరువులు వస్తున్న గిట్టుబాటు కాకుండా వ్యవసాయాన్నే ఆధారంగా చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. పంట పెట్టుబడి ఖర్చు రైతులకు రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. ముఖ్యంగా ఫర్టిలైజర్స్ షాపులు విత్తనాల ధరలు, ఎరువులు, మందుల ధరలను నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు పెంచడంతో రైతులను వాటిని కొనుగోలు చేయాలంటే అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అప్పుచేసి విత్తనాలు, మందులు కొనుగోలు చేసి పంటలు సాగు చేస్తే దిగుబడి రాక నకిలీ విత్తనాలతో రైతులు



నష్టపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్స్ షాపులపై తనిఖీలు నిర్వహిస్తున్నా మార్కెట్లో నకిలీ విత్తనాలు, మందులను అరికట్టలేకపోతున్నారని విమర్శించారు. మరింత విస్తృతంగా ఫర్టిలైజర్స్ షాపులపై తనిఖీలు నిర్వహించి రైతులను మోసం చేస్తున్న షాపులను సీజ్ చేయాలని వ్యవసాయ అధికారులను రమేష్ డిమాండ్ చేశారు. ఆ ఈ కార్యక్రమంలో విసీ కే జిల్లా ప్రధాన కార్యదర్శి కురుగుంట సోమశేఖర్, సీనియర్ నాయకులు ఉరవకొండ గోపాల్, రామంజి, కళ్యాణదుర్గం చెన్నమల్ల, మహాలింగ, రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: 25వ కార్గిల్ విజ యోత్సవ దినోత్సవా న్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యా లయ ఆవరణలో ముదిగుబ్బకు చెందిన మాజీ సైనిక అధికారి ఆలం అలీకి పలువురు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవానులకు శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దులలో దాడులు, ఉగ్రవాదుల చెరబాటుల నిరోధా నికి, దేశ సమగ్రత, దేశ భద్రతల పరిరక్షణకు ప్రమాదకరమైన ప్రాం తాలలో క్లిష్ట పరిస్థితు లలో అహర్నిశలు అకుంఠిత దీక్షతో ప్రాణాలు వడ్డీ విధులు నిర్వహిస్తున్న వారి సేవలు వెలకట్టలే నివని కొనియాడారు. సైనికుల సేవలను దేశ ప్రజలంతా స్మరించు కోవాలి అని వార న్నారు. దేశభద్రత, దేశ ప్రజలు శాంతి సౌకర్యా లతో జీవించడానికి తన కుటుంబాలను వదిలి నిర్జన ప్రమా దకరమైన ప్రదేశాలలో వీర జవానులు దేశా నికి అందించే సేవలు ఎనలేనివన్నారు. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి అన్న నానుడిని నిజం చేస్తూ త్రివిధ దళాలు దేశ పరిరక్షణ కోసం పాటుపడడం భావిత రాలకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. దేశ రక్షణ కోసం తమ విలువైన ప్రాణాలను అర్పించే వీర సైని కులు, కఠిన పరిస్థితుల లో విధులు నిర్వహిం చే సైనికులకు గౌరవం అందించడం మన అందరి బాధ్యత అని తెలిపారు. కార్గిల్ విజయోత్సవ దినోత్సవం సందర్భం గా స్థానిక మాజీ సైనిక అధికారి ఆలం అలీని సన్మానించడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సోమల ప్రకాష్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, జనసేన నాయకులు చంద్ర, పసుపులేటి వెంకటేష్, నారాయణ స్వామి, రంగనాయ కులు, కొట్టాల శివ, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా విజయ దివస్ ర్యాలీ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ పాఠశాలల విద్యార్థులతో విజయ దివాస్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లో మానవహారంగా నిలిచి దేశ భక్తిపై తమ మద్దతు తెలియజేశారు. పాకిస్థాన్ ఉగ్రమూకలు అక్రమంగా భారతదేశంలోకి చొరబడకుండా పరిరక్షించడానికి చేపట్టిన విజయ్ పేరిట కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు పూర్తయ్యింద న్నారు. ఆ కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సుభేదార్ ఈశ్వరయ్య, మాజీ సైనికోద్యోగి లక్ష్మినారాయణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు అంజినాయక్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖరౌడ్, నాయకులు సునీల్ కుమార్, అజయ్, గోపాల్, హరినాథ్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై
# అప్రమత్తంగా ఉండండి

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలం పరిధిలోని గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపీడీవో నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల




పరిధిలోని రాచువారి పల్లి ,పైపల్లి గ్రామాల్లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించి, గ్రామస్తులకు సీజనల్ వ్యాధులు, శుభ్రత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ నీటి గుంతలు ఏర్పడకుండా ,నీటిని వృధా చేయకుండా చూడాలని, దోమతెరలను వాడి దోమల నుండి రక్షణ కల్పించుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పై పల్లి ,రాచువారి పల్లి సర్పంచులు, ప్రవీణ్, వెంకటప్ప, గ్రామ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు రక్త పరీక్షలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రామాపురం వద్ద నున్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 545 మంది విద్యార్థినులకు శుక్రవారం వైద్యాధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది రక్త పరీక్షలు నిర్వహిం చారు. హిమోగ్లోబిన్ ఎంత శాతం ఉందో తెలియజేయడంతో పాటు హిమోగ్లోబిన్ తక్కువ ఉన్నవారిని సరైన ఆహారము తీసుకోవాలని, వారా నికి ఒకసారి ఇచ్చే ఐరన్ మాత్రలు కచ్చితంగా వేసుకోవా లని సూచించారు. అదేవిధంగా డి వార్మింగ్ టాబ్లెట్ కూడా వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. దీనితో పాటుగా విద్యార్థినులకు బ్యాలెన్స్ డైట్ గురించి, వ్యక్తిగత పరిశుభ్రత, గురించి సీజనల్ వ్యాధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్ఓ రామాంజనేయులు, ఆరోగ్య విద్య బోధకుడు రామచంద్ర , ఎమ్మెల్ హెచ్ పి లు ,ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల బారిన పడిన బాధితుల కోసం
# జిజిహెచ్‌లో డి అడిక్షన్ వార్డును ఏర్పాటు చేయాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా గట్టి నిఘా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, లాంటివి సాగు, రవాణా చేయకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఉపయోగించ కుండా పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో జూన్ మాసంలో రాయదుర్గం పరిధిలో ఒక గంజాయి కేసు నమోదు అయిందని, ఇతర జిల్లా మరియు రాష్ట్రాల నుండి వస్తున్న ప్రైవేట్ బస్సులను, ఇతర వాహనాలను తనిఖీలు చేయాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల భారీన పడిన బాధితుల కోసం జిజిహెచ్ లో డిఅడిక్షన్ వార్డును ఏర్పాటు చేయాలని, అక్కడ వారికి కౌన్సెలింగ్ ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రయాణికులను కూడా తనిఖీ చేయాలని, ప్రతిరోజు తనిఖీ చేసిన వాహనాల నెంబర్లు వ్యక్తుల యొక్క వివరాలు తెలపాలని సూచించారు. పాఠశాలలు, హైస్కూల్ లలో కమ్యూనిటీ డ్రైవ్ చేపట్టాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద, సరిహద్దు ప్రాంతాలలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణాపై నిఘా ఉంచాలని, ఎక్కడి నుంచి రవాణా జరిగే అవకాశం ఉందో పరిశీలించి ముఖ్యమైన బ్లాక్ స్పాట్లను గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడ గంజాయి సాగు చేయడానికి వీలు లేకుండా చూడాలని, మారుమూల ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో పలు చోట్ల పోస్టర్లను, ఐఈసీ మెటీరియల్ ను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని



హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వెల్ఫేర్ కళాశాలలలో సిసి టీవీ కెమెరాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, అన్నిచోట్ల సౌకర్యాలు బాగా కల్పించాలన్నారు. జిల్లాలోని రెస్టారెంట్లు, హోటల్స్, బార్లలో మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అవగాహన కల్పించేందుకు పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. ప్రతి మందుల షాపు నందు సీసీ కెమెరాలు పని సరిగా ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ విజయ భాస్కర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, డిటిసి వీర్రాజు, కళ్యాణదుర్గం ఆర్డిఓ రాణి సుస్మిత, డిఎంహెచ్ఓ డా.ఈ బి.దేవి, డీఈఓ వరలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, డీవీఈఓ వెంకటరమణ నాయక్, ఏసిఐఓ శ్రీధర్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం అందించండి మహాప్రభో

- సాయంత్రం 4 గంటలకు వచ్చాం 8 గంటలైనా అడ్మిషన్ చేసుకోరా..?
- మడకశిర మండలం రంగాపురం గ్రామానికి చెందిన నాగవేణి అనే మహిళ కన్నీటి పర్యంతం
- నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో దారుణమైన ఘటన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని మడకశిర మండలం రంగాపురం గ్రామానికి చెందిన నాగవేణి అనే మహిళ ఆసుపత్రిలోని అత్యవసర చికిత్స విభాగంలో వైద్యం అందడం లేదంటూ కన్నీటి పర్యంతం అయింది. తన మామ కాకన్నా కు తీవ్రమైన బీపీ ఉండడంతో హిందూపురం ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్య చికిత్సల కోసం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి శు క్రవారం సాయంత్రం నాలుగు గంటలకు చేరుకున్నారు. నాలుగు గంటలకు అడ్మిషన్ రాస్తే రాత్రి 8 గంటలైనా కనీసం పట్టించుకోవడం లేదంటూ ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. అడ్మిషన్ చేసినప్పటికీ అత్యవసర వైద్య విభాగానికి తరలించేందుకు నాలుగు గంటల సమయం పడుతుందా అంటూ ప్రశ్నించింది. తీరా తమకు వైద్యం వద్దని బయటికి వెళ్లిపోతుంటే ఇప్పుడు వచ్చి కేవలం సంతకం చేయమని బలవంతం చేస్తున్నారంటూ ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి ఎవరికి రాకూడదని ఆమె కన్నీటి పర్యంతం అయింది.




### పర్యవేక్షణ కరువు..!

శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని మంత్రి జిల్లాకు చెందిన మడకశిర ప్రాంతంలోని రంగాపురం కు చెందిన వృద్ధుడికి వైద్యం అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహించినప్పటికీ కనీసం పట్టించుకునే వారు లేకపోవడం అత్యంత దారుణమైన సంఘటన అని అక్కడ ఉన్నవారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి వైద్యం కోసం వేచి చూడాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో పర్యవేక్షణ కరువడంతో ఇలాంటి దారుణమైన ఘటనలు రోజు చోటు చేసుకుంటున్నాయని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల కూడా తీవ్ర అనారోగ్యంతో వచ్చిన ఓ రోగికి వైద్యం అందించడంలో వైద్యులు తీవ్ర నిర్లక్ష్యం చేశారు. విషయాన్ని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావుకు తెలియజేస్తే తప్ప వారు ఎలాంటి వైద్యం అందించేందుకు ముందుకు రాలేదు. ఈ దారుణమైన ఘటన రెండు రోజుల క్రితం చోటు చేసుకోగా రెండు రోజులు గడవకముందే మరి అదే దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. వైద్యుల పర్యవేక్షణ లేకపోవడం ఆసుపత్రి ఉన్నతాధికారి కనీస పర్యవేక్షణ మర్చిపోవడంతో ఇక్కడ దారుణమైన పరిస్థితి నెలకొంది. వైద్య సేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ రోజువారి సంఘటనలు చోటు చేసుకుంటున్న వైద్యులు అధికార యంత్రాంగంలో ఎలాంటి మార్పులు రాకపోవడం దౌర్భాగ్యమైన పరిస్థితి అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





## హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం నాడు పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ సందర్శించడం జరిగింది.జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి ఆసుపత్రి వైద్య సేవలు, ఆసుపత్రి సమస్యలపై వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఓపి విభాగం, మెడిసిన్ స్టోర్ రూమ్ ను పరిశీలించి వైద్య సేవలు గురించి రోగులకు,అన్ని రకాల మందులు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ హిందూ పురం ప్రభుత్వ ఆసుపత్రి పట్ల ప్రత్యేక దృష్టి సారించినట్లు సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ పేర్కొన్నారు. అదేవిధంగా సక్రమమైన పద్ధతిలో వైద్య సేవలు అందించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ రోహిల్ కుమార్, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### - స్పెషలాఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి



అమడగూరు, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రతి వ్యక్తికి ఆధార్ తప్పనిసరిగా గుర్తించాయని, ఇది వరకు ఆధార్ నమోదు చేసుకొని వారికి, చిన్నారులకు ప్రభు త్వం ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఈనెల 23 నుంచి 27 వరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆధార్ ప్రత్యేక శిబి రాలు ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం మహమ్మదా బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధార్ ప్రత్యేక శిబిరాన్ని స్పెషల్ ఆఫీసర్ చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండ లంలో అన్ని గ్రామ పంచాయతీలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అవసరమైతే పాఠశా లలు, కళాశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరా లు ఏర్పాటు చేస్తామ న్నారు. ప్రత్యేక శిబిరాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో ఏపిఎం గోపాల్, ఎంఈఓ జిలాన్ భాష, పంచా యతీ కార్యదర్శి సునియా, డిజిటల్ అసిస్టెంట్ అశోక్ కుమార్, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నా రు.

## పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు...

### 10 మంది ఎంపిక

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం రుద్రంపేట పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ , వారి ఆధ్వర్యం లో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ.. ఈ ప్రాంగణ నియామకాలను బీటెక్, డిగ్రీ విద్యార్థులు కోసం నిర్వహించామని 100 మంది కి పైగా విద్యార్థులు హాజరు కాగా ఆన్ లైన్ ఎగ్జాం, ఆపరేషన్స్ ఇంటర్వ్యూ, హెచ్ ఆర్ ఇంటర్వ్యూ ల అనంతరం చివరి గా 10 మంది ఎంపిక అయ్యారని వీరిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా గా నియమిస్తారని, వార్షిక వేతనం 3.25 లక్షలు ఉంటుందని తెలిపారు.



ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ , కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.భాను కిరణ్, ఏ ఓ డా.మనోహర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు సల్మాన్ అహ్మద్, జావేద్ పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలు విజయవంతం చేయడానికి

# ప్రజలందరూ సహకరించాలి : జిల్లా ఎస్పీ రత్న

హిందూపురం మేజర్ న్యూస్:-రాబోవు సెప్టెంబర్ మాసంలో హిందూపురంలో జరుగు వినాయక చవితి ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ రత్న పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలో కె.వి.ఆర్.ఫంక్షన్ హాల్ లో డీఎస్పీ కనెక్షన్ అధ్యక్షతన వినాయక విగ్రహాల మండపాల నిర్వాహకులతో శుక్రవారం నాడు ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాల శాంతి కమిటీ సమావేశానికి జిల్లా ఎస్పీ హాజరై పలు సూచనలు సలహాలు సూచించారు, రాబోవు సెప్టెంబర్ లో నిర్వహించే వినాయక ఉత్సవాలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ప్రధానంగా వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా అందరికీ ఆమోదయోగంగా ఉండే విధంగా నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. గతంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లు జరగకుండా ముందు జాగ్రత్తగా వాటన్నిటిని సరిదిద్దుకొని వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రధానంగా నిర్వాహకులు, ప్రముఖులు, ప్రజలు నియమ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. నిమజ్జన కార్యక్రమం పర్వదినాన ఎవరికి



ఎలాంటి ఆటంకం లేకుండా దిగ్విజయంగా నిర్వహించాలని.పోలీస్ శాఖ, మున్సిపల్, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులందరూ సమన్వయం పాటించి వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం జయప్రదం చేయాలని ఆమె కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనాథ్ రెడ్డి, హిందూపూర్ వన్ టౌన్ సిఐ శ్రీనివాసులు, రూరల్ సీఐ లు ఈరన్న , శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ ఏ ఈ లు , వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలసాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సలకంచెరువు,రాచేపల్లి రైతు సేవా కేంద్రాలలో పంట సాగుదారుల ధ్రువీకరణ పత్రాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ అధికారులు తెలియజేశారు.రైతులు సాగు చేస్తున్న పంటలపై సాగు మెళకువలురైతులకు తెలియచేయటం జరిగింది. రెవెన్యూ సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు సిసిఆర్సీ పంట సాగు ధ్రువీకరణ పత్రాలపై అవగాహన నిర్వహించినట్లు జిల్లా వనరుల కేంద్రం అనంతపురం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మద్దులేటి,ఏడీఏ శైలజా, ఏఓ శ్రీనివాసులు,మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ ,ఎఈఓ ప్రసాద్ తెలియజేశారు. వేరుశనగ ఈ నెలాఖరు వరకు సాగుచేయవచ్చని అన్నారు.ఆగస్టు మొదటి వారం వరకు కంది, పెసర,ఉద్దీ, కొర్ర,ఉలవ పంటలు సాగు చేయవచ్చని తెలిపారు.పత్తి పంటకు విత్తన శుద్ధి తప్పని సరిగా నిర్వహించుకోవాలని తెలియజేశారు.భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేసుకోవాలని,భూమి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ,మెరుగు పరచే



ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీహెచ్ ఏ రాజేశ్వరి,ఎంపీఈఓ జయలక్ష్మి,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రామచంద్రుడు,పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించండి



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలో టిడిపి వర్సెస్ వైసిపి నాయకులు మధ్య ఆరోపణలు పిక్ స్టేజ్‌కు చేరుకుంటున్నాయి. కొడికొండ చెక్ పోస్ట్ గంగోత్రి డాబా నందు శుక్రవారం మండల కన్వీనర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో విలేకరుల సమావేశం నిర్వహిస్తూ కన్వీనర్ మాట్లాడుతూ మండలంలో కక్షలు పక్కనపెట్టి అభివృద్ధికి సహకరించాలని, తెలుగుదేశం పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. అభివృద్ధి అంటే టిడిపి తోనే సాధ్యమని తెలుసుకొని పార్టీని వీడినామని తెలిపారు. ఇకనైనా మండలంలో అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజనప్ప, నందీష్, అశ్వత్తప్ప, సోమశేఖర్, తిప్పారెడ్డి, ఆంజనేయులు, శ్రీదేవి, వైస్ ఎంపీపీ బయప్ప, బాలాజీ, లక్ష్మీనరసప్ప, గౌరీ శంకర్, నేసే చౌడప్ప ,గాజుల నాగరాజు ,భయపరెడ్డి, క్రేన్ మల్లికార్జున, ఆదిమూర్తి, పరిటాల వెంకటేష్, యు నాగరాజు, రఫీక్, గంగాధర్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎస్‌సి హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన డిపిఓ

రోళ్ల, మేజర్ న్యూస్ : రోళ్ల మండలము పరిధిలో గల సిఎస్‌సి హెల్త్ సెంటర్‌ను శుక్రవారం డిపిఓ ఆఫీసర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, డా సుజన, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

### పంచాయతీ కార్యదర్శి ఏ గౌస్ సాహెబ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : డెంగ్యూ, మలేరియా, డయేరియా, చికెన్ గునియా లాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పట్టణవాసులు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శుక్రవారం డ్రై డే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు పట్టణములో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని డ్రైవర్ కాలనీ, లక్ష్మీ నరసింహ కాలనీ పరిసరాల్లో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఆ ప్రాంతంలోని రోడ్లు, మురుగు కాలువల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుధ్యం కార్మికుల చేత తొలగింప చేశారు. అపరిశుభ్రతగా ఉన్న ప్రాంతాల వద్ద మిలాథిన్, బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. మురికి నీటి నిల్వల వద్ద, డ్రైనేజీలు వద్ద అబ్బేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. సీజనల్ వ్యాధులు డయేరియా, చికెన్ గునియా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు సోకకుండా పరిసర ప్రాంతాల్లో ముందస్తు చర్యల్లో భాగంగా శానిటేషన్, పరిశుభ్రత పనుల పట్ల ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు, సచివాలయ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు గౌస్ సాహెబ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత..



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు వన మహోత్సవం నిర్వహించారు. తాసిల్దార్ లోకేశ్వరి, ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఏవో సోమశేఖర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మొక్కలు నాటడం వలన రాబోయే భావితరాల వారికి మనం మంచి వాతావరణం, కావలసిన ఫలాలను అందించడం, మానవుడు నివసించుటకు కావలసిన కలప, మనంతినే ఆహారం సమాజంలో జీవించుచున్న అనేక ప్రాణులు మొక్కలపై ఆధారపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ లహరిక , ఏపీవో నాంచారమ్మ వీఆర్వోలు గోపాల్ రెడ్డి, ఆదినారాయణ, శివారెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ పక్కడ్ బందీగా ఇవ్వాలి...

అమడగూరు, మేజర్ న్యూస్ :ఆగస్టు 1వ తేదీ నుంచి పింఛన్ల పంపిణీను పకడ్బందీగా నిర్వహిం చాలని మండల ప్రత్యేక అధికారి చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచా యతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసి స్టెంట్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ నుంచి పింఛన్ల పంపిణీను పక్బందీగా పంపిణీ చేయాలన్నారు.డబ్బులు పంపిన అనంతరం మిగిలిన డబ్బులను ప్రభుత్వానికి తిరిగి ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ సర్వీసెస్ డబ్బులను ఎప్పటికప్పుడు డిజిటల్ అసిస్టెంట్ లు ప్రభుత్వ ఖజానా ఖాతాకు జమ చేయా లన్నారు.అలాగే ఓడియఫ్ కార్యక్రమం ను పూర్తి చేయాలని ఆదేశించారు.సచివాలయం సిబ్బంది బయో మెట్రిక్ సమయానికి వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి,పంచా యితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన స్పెషలాఫీసర్

అమడుగూరు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శు క్ర వారం మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం హాస్టల్స్, ఆసుపత్రుల తనిఖీలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ట్లు వారు తెలిపారు. రోగులకు అందిస్తున్న వైద్య చికిత్సలపై వైద్యులు అపర్ణను, మోనాలను అడిగి తెలుసుకు న్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చికిత్స అందించాలని సూచించారు. ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవల వివరాలను కలెక్టర్ కి పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన పంచాయితీరాజ్ ఛాంబర్ నాయకులు

శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ లను రాష్ట్ర సచివాలయంలో వారి కార్యాలయాల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై వి బి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈకార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శి ఇస్మాయిల్ ,అనంతపురం ఉమ్మడి సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హిందూపురం రూరల్ అప్ గ్రేడ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలోని రూరల్ ఆఫ్ గ్రేడ్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ వి. రత్న ఐపీఎస్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం పోలీసు పోలీస్ స్టేషన్ పరిసరాలు లాకప్ గదులు ,రిసెప్షన్ కౌంటర్ పరిశీలించారు. సిబ్బంది యొక్క విధులపై ఆరా తీశారు.స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి, నమోదైన పెండింగ్ కేసులపై ఆరా తీశారు.పెండింగ్ కేసులు దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నదని ఆరా తీసి,విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గం జాయి, నాటుసారా అక్రమ రవాణా నియంత్రకు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేసారు. కర్ణాటక బోర్డర్ చెక్పోస్టులలో నిరంతరం నిఘాతో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్ఫోర్స్మెంట్ విధులు పెంచి అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని కె. వి. ఆర్ ఫంక్షన్ హాల్ లో వినాయక మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాట్ల నిర్వహించడం జరుగు తుందన్నారు. నిర్వాహకులు, భక్తులు వినా యక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ కన్జక్షన్ , సిఐలు శ్రీనివాసులు, ఈర న్న, ఏ శ్రీనివాసులు, ఎస్ఐ లు ఉన్నారు.

# ఉద్దేశపూర్వకంగా అవాస్తవాలు ప్రచారం..

**- నిబంధనల ప్రకారమే ఫైళ్లు నిర్వహిస్తున్నాం**

**- జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:జిల్లా బీసీ సంక్షేమ శాఖలో ప్రతి ఫైలు నియమ నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని, ఇటీవల వివిధ దినపత్రికలలో ప్రచురితమైన వార్తలు, ఏఐఎస్బి లీడర్లు జిల్లా కలెక్టర్ కు ఇచ్చిన అర్జీలు, వాట్సాప్ గ్రూపులో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆ శాఖ డిడి కుష్బూ కొఠారి శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. గతంలో తనపై చార్జెస్ ఉన్న విషయం వాస్తవమేనని, దాన్ని ఆధారంగా పెట్టుకుని ఉద్దేశపూర్వకంగా పలు పత్రికల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. డివిజనల్ ఆఫీసర్ల రిపోర్టు ఆధారంగా, నియమ నిబంధన ప్రకారమే ఫైల్ పెడతామని డిడి తెలిపారు. జిల్లాలో హాస్టల్ వార్డెన్ల మధ్య చిన్న చిన్న మనస్పర్థాల మధ్య విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడంతో అనంతపురంలోనే డిప్యూటేషన్ పై వేయడం జరిగిందన్నారు.

ఈ శాఖలో ఏడు మంది నాలుగో తరగతి ఉద్యోగులు పదవి విరమణ పొందడం వలన, పని సౌలభ్యం కోసం విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా కొంతకాలం మాత్రమే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను సర్దుబాటు చేయడం జరిగిందని డిడి తెలిపారు. వాల్మీకి జయంతికి సంబంధించిన ఎటువంటి అవకతవకలు జరగలేదని, అవాస్తవాలు ప్రచారం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని డిడి కుష్బూ కొఠారి తెలిపారు.